www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

విజయ దశమి శుభాకాంక్షలు

శనివారం | 12-10-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 284

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00, రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51

Srikakulam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

స్వేచ్ఛావతి అమ్మవారికి 225 పిండి వంటలతో నైవేద్యం



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇచ్ఛాపురంలోని స్వేచ్ఛావతి అమ్మవారికి శుక్రవారం 225 రకాల పిండి వంటలతో నైవేద్యం సమర్పించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.

- ఇచ్ఛాపురం



శ్రీకాకుళం : మహిషాసురమర్దనిగా విజయదుర్గమ్మ



సంతోషిమాత ఆలయంలో..



బలగలోని బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే శంకర్



తుల్జాభవానీ ఆలయంలో..



పాతపట్నం: నీలమణి దుర్గమ్మ..

దుర్గమ్మా.. దయ చూపమ్మా..

- భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు
- మహిషాసుర మర్దనిగా దర్శనం
- నేడు విజయదశమి

శ్రీకాకుళం కల్చరల్/ పాతపట్నం, అక్టోబరు 11: విజయదశమిని పురస్కరించుకుని శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. శుక్రవారం వివిధ ఆలయాల్లో అమ్మవారు మహిషాసుర మర్దనిగా దర్శనమిచ్చారు. శ్రీకాకుళం నగరం బలగలోని బాలత్రిపుర సుందరీ కాలభైరవ ఆలయంలో అమ్మవారిని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ దర్శించుకున్నారు. శ్రీకాకుళం నగరంలోని బొందిలీపురంలో తుల్జాభవానీ, మొండేటివీధిలో లలితాదేవి, నక్కవీధిలోని ఉమా జఠలేశ్వరాలయం, బాకర్‌సాహెబ్‌పేటలో దుర్గామహాలక్ష్మి, ఉమారుద్రకోటేశ్వరాలయం, పాతశ్రీకాకుళంలో సంతోషిమాత ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పాతపట్నంలోని శ్రీనీలమణి దుర్గమ్మను అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. దుర్గమ్మా.. దయచూపమ్మా.. అని వేడుకున్నారు. అలాగే శనివారం దసరా సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వాహన పూజలకు సంబంధించి దేవదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లాతోపాటు విజయనగరం, పార్వతీపురం, విశాఖపట్నం, ఒడిశా రాష్ట్రం నుంచి కూడా అధిక సంఖ్యలో ఇక్కడకి తరలివచ్చి.. వాహన పూజలు చేయనున్నారు. ఇదిలా పూజాసామగ్రి కొనుగోలుదారులతో మార్కెట్లు కిటకిటలాడాయి.

ఒంటరి మహిళలే టార్గెట్

- చైన్ స్నాచింగ్ కేసులో నలుగురి అరెస్ట్
- 11 తులాల బంగారు ఆభరణాల స్వాధీనం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం క్రైం, అక్టోబరు 11: జిల్లాలో పలాస, సోంపేట ప్రాంతాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న చైన్ స్నాచింగ్ దొంగలను పోలీసులు పట్టుకున్నారు. ఒంటరి మహిళలు, శివారు ప్రాంతాల ఇళ్లే లక్ష్యంగా వారు దొంగతనాలకు పాల్పడినట్టు విచారణలో నిర్ధారించారు. ఈ మేరకు శుక్రవారం శ్రీకాకుళంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి వివరాలు వెల్లడించారు. 'కాశీబుగ్గ పోలీసుస్టేషన్ పరిధిలో గత నెల 16న చైన్ స్నాచింగ్ జరిగింది. ఈ నెల 5న రాబరీ కేసు నమోదైంది. సోంపేట పోలీసుస్టేషన్ పరిధిలో గత నెల 25న చైన్ స్నాచింగ్ జరిగింది. ఈ కేసుల్లో నలుగురి నిందితులను అరెస్టు చేశాం. ఏఎస్పీ(క్రైం) పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాశీబుగ్గ, సోంపేట సీఐలు దాడిమోహన్‌రావు, మంగరాజు ఈ కేసులను ఛేదించారు. మెళియాపుట్టి మండలం గొప్పిలికి చెందిన ఏ1 బసవ కిరణ్ కుమార్, అతని స్నేహితుడు ఏ2 బండారు ఉమామహేశ్వరావు, ఆయన తండ్రి ఏ3 బసవ రాజగోపాల రావుతో పాటు విశాఖలో నివాసముంటున్న బంధువు ఏ4 మర్రివలస సంధ్యను అరెస్ట్ చేశాం. కిరణ్‌కుమార్, ఉమామహేశ్వరరావు, రాజగోపాలరావు కలిసి రెక్కీ చేసి పథకం ప్రకారం చోరీలకు పాల్పడేవారు. దోచుకున్న బంగారు ఆభరణాలను విశాఖలో ఉన్న సంధ్య ద్వారా ఓ ఫైనాన్స్ కంపెనీలో తాకట్టు పెట్టి డబ్బులు వాడుకున్నారు. మరికొంత బంగారాన్ని ఒడిశా రాష్ట్రం బరంపురంలోని ఫైనాన్స్ కంపెనీలో తాకట్టు పెట్టారు. ఈ క్రమంలో దొంగిలించిన ఆభరణాలను మరోసారి తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకునేందుకు విశాఖ వెళ్తున్న సందర్భంలో పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి 11 తులాల బంగారు ఆభరణాలు, ఒక కత్తి, బైక్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. అలాగే బరంపురంలో తాకట్టు పెట్టిన నాలుగున్నర తులాల బంగారు ఆభరణాల రశీదులు కూడా సేకరించాం. త్వరలో ఆ బంగారాన్ని కూడా రికవరీ చేస్తామ'ని ఎస్పీ తెలిపారు.

ఆర్మీలో పనిచేసి.. దొంగగా మారి..

'ఈ కేసులో ఏ1గా ఉన్న కిరణ్‌కుమార్ గతంలో ఆర్మీలో టెక్నికల్ విభాగంలో సోల్జర్‌గా పని చేసి 2023లో ఉద్యోగం మానేశాడు. ఉద్యోగంలో ఉన్నప్పటి నుంచే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతూ రూ.సుమారు 30లక్షలు పోగొట్టుకున్నాడు. అప్పులు తీర్చలేక తన బాల్య మిత్రుడైన ఉమామహేశ్వరరావుతో కలిసి దొంగతనాలు చేసేవాడు. వీరికి రాజగోపాలరావు కూడా సహకరించేవాడు. ఈ ముగ్గురూ.. ఒంటరి మహిళల ఇళ్లు, శివారు ప్రాంతాల ఇళ్లే లక్ష్యంగా రెక్కీ చేసి.. చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడేవారు. వారు దొంగిలించిన బంగారాన్ని విశాఖలో నివాసం ఉంటున్న సంధ్య.. ఫైనాన్స్ కంపెనీలో తాకట్టు పెట్టి.. 25 శాతం తన వాటాగా తీసుకునేది. మిగిలిన సొమ్మును వారికి అందజేసేది' అని ఎస్పీ మహేశ్వరరెడ్డి వివరించారు. శివారు ప్రాంత ప్రజలు, ఒంటరి మహిళలు.. అపరిచిత వ్యక్తులు తారసపడినప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కేసును ఛేదించిన ఏఎస్పీ (క్రైం) పి.శ్రీనివాసరావు, సీఐలు దాడి మోహన్‌రావు, మంగరాజు, ఎస్ఐ హైమావతి, హెచ్‌సీ గౌరయ్య, కానిస్టేబుళ్లు షణ్ముఖరావు, ప్రసాద్, ఉషాకిరణ్, ప్రదీప్, కిరణ్‌కుమార్, కామేష్ ఈశ్వరరావులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

హుద్‌హుద్.. విలయమే!

- తుఫాన్ బీభత్సానికి దశాబ్దం



మెళియాపుట్టి మండలం ఇలాయిపురంలో కూలిన ఇళ్లు (ఫైల్)

(మెళియాపుట్టి)

హుద్‌హుద్ తుఫాన్.. జిల్లాను చిగురుటాకులా వణికించింది. 2014 అక్టోబరు 12న తుఫాన్ విధ్వంసం సృష్టించింది. గంటకు 200 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులు.. ఎడతెరిపి లేని వర్షంతో అపార ఆస్తి నష్టం జరగ్గా, వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. బాధితులను ఆదుకునేందుకు అప్పటి ప్రభుత్వం యుద్ధప్రాతిపదిక చర్యలు చేపట్టింది. ఇళ్లు ధ్వంసమైన నిరాశ్రయులకు గృహాలు మంజూరు చేసి అండగా నిలిచింది. కాగా హుద్‌హుద్ విలయం వచ్చి.. నేటికి దశాబ్ద కాలం అవుతున్నా.. ఆ బీభత్సాన్ని జిల్లావాసులు మరిచిపోలేకపోతున్నారు. గాలుల తీవ్రతకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, తుఫాన్ తీరందాటే వరకూ బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీశామని అప్పటి రోజులను గుర్తు చేసుకుంటున్నారు. ఉత్తరాంధ్రపై హుద్‌హుద్ తుఫాన్ తీవ్ర ప్రభావం చూపింది. విశాఖకు ఆనుకుని ఉండడంతో జిల్లాలో కూడా తుఫాన్ కారణంగా భారీ నష్టం వాటిల్లింది. ఉద్దానం ప్రాంతంతోపాటు శ్రీకాకుళం, రణస్థలం, ఎచ్చెర్ల, నరసన్న పేట.. ఇలా ప్రతి మండలంలోనూ వేలాది ఎకరాల్లో పంటలు ముంపునకు గురయ్యాయి. పలుచోట్ల చెట్లు కూలి.. రాకపోకలు స్తంభించాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగి గ్రామాలు అంధకారంలో మగ్గాయి. జీడి, మామిడి తోటలు దెబ్బతిన్నాయి. ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహాయంతో పోలీసులు, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. నిరాశ్రయులకు పునరావాసం కల్పించారు.

ప్రాణాలకు తెగించి..

హుద్‌హుద్ తుఫాన్ సమయంలో పర్లాఖిమిడికి చెందిన మహిళా ఎస్ఐతోపాటు ఒక కానిస్టేబుల్.. బరంపురం నుంచి పర్లాఖిమిడికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. మెళియాపుట్టి మండలం కొసమాళ వద్ద మహేంద్రతనయ ఉప్పొంగి ప్రవహించడంతో వారి ద్విచక్ర వాహనం కొట్టుకుపోయింది. మహిళా ఎస్ఐ, కానిస్టేబుల్ ఒక చెట్టు పైకి ఎక్కి కేకలు వేశారు. రాత్రి సమయం కావడంతో అటువైపు ఎవరూ రాలేదు. సూర్యోదయాన మెళియాపుట్టి గ్రామస్థులకు వారి అరుపులు వినిపించడంతో.. పోలీసులకు సమాచారం అందజేశారు. అప్పటి ఎస్ఐ రాజేష్.. తన ప్రాణానికి తెగించి వారిద్దరినీ కాపాడారు. ఆయన సాహసాన్ని గుర్తిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అవార్డును ప్రదానం చేసింది. ఆ రోజు తలచుకుంటేనే.. తమకు వణుకు పుడుతోందని మహిళా ఎస్ఐ, కానిస్టేబుల్ తెలిపారు. బతుకుపై ఆశలు వదులుకున్నామని, తమకు పునర్జన్మ లభించిందని వెల్లడించారు.



చెట్టు కొమ్మపై చిక్కుకున్న మహిళా ఎస్ఐ (ఫైల్)

అక్టోబర్ అంటే హడల్..

జిల్లావాసులు ఏటా అక్టోబరు వచ్చిందంటే చాలు.. హడలిపోతారు. ప్రధానంగా ఉద్దానం వాసులు ఉలిక్కిపడతారు. అక్టోబరు నెలలోనే తుఫాన్ల ప్రభావం అధికంగా ఉండడమే ఇందుకు కారణం. 1995 నుంచి 2014 వరకు వరుస తుపాన్లు అక్టోబరులో రావడం గమనార్హం. 2018లో అక్టోబరు 11 సంభవించిన తితలీ తుఫాన్ మందస, వజ్రపుకొత్తూరు మండలాల వద్ద తీరం దాటడంతో ఉద్దానం రూపురేఖలు కోల్పోయింది. గతంలో 1977, 1995, 1999, 2004, 2013, 2014 సంవత్సరాల్లో తుపాన్లు ఉద్దానాన్ని గడగడలాడించాయి. వాస్తవంగా ఈప్రాంతంలో 12వేల హెక్టార్లలో కొబ్బరి పంట, దాదాపు 5వేల ఎకరాల్లో జీడి, మామిడి, అరటి వంటి అంతర పంటలను పండిస్తున్నారు. అయితే ప్రతి తుఫాన్‌కు కొబ్బరి చెట్లు నేలకొరగడం, అంతర పంటలు పాడవ్వడం పరిపాటిగా మారిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. హుద్‌హుద్, తితలీ తుఫాన్ల ప్రభావం నుంచి తాము ఇప్పటికీ కోలుకోలేకపోతున్నామని వాపోతున్నారు.

బతుకుతాము అనుకోలేదు..



హుద్‌హుద్ తుఫాన్ రోజు రాత్రి.. గాలీవాన బీభత్సాని చూసి.. బతుకుతాం అనుకోలేదు. మాది కొండపై ఉన్న గ్రామం కావడంతో చెట్లు అన్ని నేలకొరిగాయి. భీకరగాలుల శబ్దానికి భయాందోళన చెందాం. వర్షం ప్రభావంతో ఇల్లు కూలిపోయింది. క్షణాల్లో తప్పించుకుని.. ప్రాణాలతో బయటపడ్డాం.

-జయ్యమ్మ కేరాశింగి, మెళియాపుట్టి

గుర్తుకొస్తే.. భయమేస్తుంది..



హుద్‌హుద్ తుఫాన్ గుర్తుకు వస్తే.. ఇప్పటికీ భయమేస్తోంది. అటువంటి ప్రళయం ఎప్పుడూ చూడలేదు. మాది మట్టి ఇల్లు. తలదాచుకునేందుకు ఇతరుల ఇంటికి వెళ్లిపోయాం. వర్ష బీభత్సంతో ఇబ్బందులు పడ్డాం.

-ఎస్.బైరాగి, బంజిరు, మెళియాపుట్టి



4,594

- మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు
- ఇంకా పెరిగే అవకాశం.. బెదిరింపులు బేఖాతరు
- ప్రభుత్వానికి రూ.91.88 కోట్ల ఆదాయం

(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

ప్రైవేటు మద్యం దుకాణాల ఏర్పాటుకు గడువు ముగిసింది. ఆఖరిరోజున దరఖాస్తులు వెల్లువలా అందాయి. ఇంతవరకు తెరవెనుక నేతల బెదిరింపులకు ఆగిన వ్యాపారులు.. భయం వీడారు. అటు ప్రభుత్వం.. ఇటు మంత్రితోపాటు.. జిల్లా అధికార యంత్రాంగం అంతా స్వేచ్ఛగా దరఖాస్తులు పెట్టుకోండి.. ఎవరైనా అడ్డుకుంటే ఎస్పీకి ఫిర్యాదు చేయండి అంటూ బహిరంగంగానే చెప్పడంతో అంతటా మార్పు వచ్చింది. జిల్లాలో 158 మద్యం దుకాణాలకు గాను మొత్తంగా 4,594 దరఖాస్తులు నమోదయ్యాయి. ఈ నెల 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించారు. అయితే అప్పట్లో అధికార పార్టీ నాయకులు.. వారి అనుచరులు కొన్ని నియోజకవర్గాల్లో మద్యం వ్యాపారం కోసం దరఖాస్తులు వేద్దామనుకున్నవారిని ప్రత్యక్షంగానూ.. పరోక్షంగాను బెదిరించారు. ఎందుకులే.. అని వ్యాపారులు కూడా నెమ్మదించారు. దీంతో అంతా సిండికేట్‌గా వ్యవహారం నడిచింది. ఆ తర్వాత జిల్లాలో పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వం కూడా సమాచారం సేకరించింది. గుట్టుగా ఒక్కొక్కరికి హెచ్చరికలు జారీ చేసింది. దీంతో నేతలెవరూ కలుగజేసుకోలేదు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రానికి 4,594 దరఖాస్తులు అందాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల నమోదుకు అవకాశం ఉండడంతో ఈ సంఖ్య పెరిగే అవకాశముంది.

ఆఖరిరోజున 1,167 దరఖాస్తులు

శుక్రవారం ఒక్కరోజు ఏకంగా 1,167 దరఖాస్తులు అందాయి. సరాసరి ఒక్కో దుకాణానికిగాను 28 మంది చొప్పున పోటీ పడుతున్నారు. ఇదిలా ఉండగా.. ఒక్కో దుకాణం కోసం దరఖాస్తు చేసుకున్నవారు సమర్పించిన నాన్‌రిఫండబుల్ రూ. 2లక్షలు... ఇలా 4,594 దరఖాస్తులకు గాను ప్రభుత్వానికి ఏకంగా రూ.91.88 కోట్ల ఆదాయం సమకూరింది.

14న డ్రా...

ఈ నెల 14న శ్రీకాకుళం అంబేడ్కర్ ఆడిటోరియంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆధ్వర్యంలో డ్రా ప్రక్రియ ఉంటుంది. 16 నుంచి కొత్త వైన్‌షాపులు ఏర్పాటు కానున్నాయి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా 14న ఉదయం ఏడు గంటలకే చేరుకోవాలి. అలానే వారి ఎంట్రీపాస్‌ను కూడా పొందాల్సి ఉంది. ఫొటో ఐడీని తీసుకు రావాల్సి ఉంది. అభ్యర్థులకు బదులు వారి అనుచరులు పాల్గొంటే... సంబంధిత ధ్రువపత్రం తప్పనిసరిగా తీసుకురావాలని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతినాయుడు వెల్లడించారు.

ఆంధ్రాకు పోదాం పదండి

- మద్యం దుకాణాలకు పోటీ పడుతున్న ఒడిశా వాసులు

(మెళియాపుట్టి)

జిల్లాలో ఒడిశా సరిహద్దులో ఉన్న మండలాల్లో మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు ఒడిశాకు చెందిన నాయకులు, వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. మాకు దుకాణాలు కేటాయిస్తే.. పెట్టుబడి పెట్టుకుని.. సగం వాటా మీకు ఇస్తామంటూ.. ఇక్కడి నాయకులతో బేరసారాలు సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వారం రోజుల కిందట కొంత మంది ఒడిశాకు చెందిన నేతలు.. కూటమి నాయకులతో విశాఖలో సమావేశమై.. దీనిపై చర్చించినట్టు తెలిసింది. జిల్లాలో అధికంగా పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు, టెక్కలి మండలాల్లో షాపుల నిర్వహణకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే సిండికేట్ అయి ఒక్కో షాపునకు 10 నుంచి 15 వరకు దరఖాస్తు లు వేసి.. డ్రా ఎవరికి వచ్చినా వారే నిర్వహించు కునేలా ఏర్పాట్లు చేసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నాడు అలా..నేడు ఇలా..

గత వైసీపీ ప్రభుత్వంలో నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు విక్రయించారు. మందుబాబులు ఈ మద్యాన్ని తాగలేక ఒడిశాకు వెళ్లేవారు. అక్కడి మద్యాన్ని అక్రమంగా దిగుమతి చేసుకునేవారు. దీనిపై అధికంగా కేసులు కూడా నమోదయ్యాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పక్క రాష్ట్రాల కన్నా మద్యాన్ని తక్కువ ధరకు విక్రయించేలా.. నాణ్యమైన బ్రాండ్లు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు చేపడుతోంది. దీంతో ఇక్కడ దుకాణాలను దక్కించుకునేందుకు ఒడిశా నుంచి వ్యాపారులు ఆసక్తి చూపడం చర్చనీయాంశమవుతోంది.


18న విడుదల
విజయదశమి శుభాకాంక్షలతో
A PRAVEEN JETTI Film
కల్లకాంపౌండ్
-1995-
STORY, SCREENPLAY, DIRECTION
PRAVEEN JETTI
PRODUCERS
Smt HARIKA JETTI, BURRA MALLESH GOUD (BOTTU), Smt PITLA VIJAYA LAKSHMI
DOP ARE SANDEEP MUSIC SAI SRINIVAS EDITING PANDU
DANCE KARIA NANDA, MAHESH FIGHTS VIOLENT VELU
SUCHIN CINEMAS LLP


A FILM BY KALYAN CHAKRAVARTHY
దసరా శుభాకాంక్షలు
FROM TEAM REWIND
IN THEATERS OCTOBER 18
రివైండ్
SCREENPLAY, DIALOGUES, PRODUCER & DIRECTOR KALYAN CHAKRAVARTHY
MUSIC ASHIRVAD DOP SHIVARAM CHARAN ACTION DIRECTOR NATRAJ CHOREOGRAPHY RAJ KRISHNA STORY BHARAT CHOUDARY
LYRICS RAVI VARMA AKULA EDITOR THUSHARA PALA SFX ETHIRAJ FINAL MIX RAMA NAIDU STUDIOS DI RAJU REDDY PRO MADHU


DARK HISTORY LEADS TO DEADLY MYSTERY
OCT 18TH RELEASING IN THEATERS
దసరా శుభాకాంక్షలు
వీక్షణం
THE OBSERVER IS OBSERVED
ADITYA MUSIC


SUBISHI ENTERTAINMENTS
ASIAN SURESH ENTERTAINMENT LLP
దసరా శుభాకాంక్షలు
లగ్గం
THE CRAZIEST WEDDING EVER
WRITTEN & DIRECTED BY RAMESH CHEPPALA
PRODUCED BY VENUGOPAL REDDY
WORLDWIDE RELEASE OCTOBER 25 IN THEATERS
MN BAL REDDY
MANISHARMA
CHARAN ARJUN
BONTHALA NAGESWARA REDDY
KRISHNA ARTS
G. KRISHNNA
SRIDHAR
AJAY SIVA SANKAR
VIVAREDDY POSTERS
ADITYA MUSIC


SMT. CHINTA VARALAXMI PRESENTS
KA PRODUCTIONS
దసరా శుభాకాంక్షలు
SCAN THE QR CODE TO WATCH TEASER
KIRAN ABBAVARAM
క
క క క క


SVM SRI VEDAKSHARA MOVIES
విజయ దశమి శుభాకాంక్షలు
RANGAPURAM RAGHAVENDRA
MURALI KRISHNA CHINTALAPATI PRESENTS
COMING SOON
శ్రీ శ్రీ శ్రీ రాజావారు
WRITTEN & DIRECTED BY VEGESNA SATISH
PRODUCED BY CHINTHAPALLI RAMARAO (SE)


దసరా శుభాకాంక్షలు
హంతుడు
THE DESTROYER
DR. LAKSHMANA RAO DIGGALA, DR. PRAVEEN REDDY


GUNA HANDMADE FILMS
SMT. RAGINI GUNA PRESENTS
EARLY 2025
యుఫోరియా
euphoria
A GUNASEKHAR FILM
SCAN FOR GLIMPSE
దసరా శుభాకాంక్షలు
PRODUCED BY NEELIMA GUNA
KAALA BHAIRAVA PRAVEEN K POTHAN


people MEDIA FACTORY
CHITRALAYAM
DONEPUDI CHAKRAPANI
PRESENTS
మన కుటుంబం మొత్తం 'విశ్వం'
చిత్రం చూస్తూ కడుపుబ్బా నవ్వుతూ సంతోషంగా
"దసరా" పండగ చేసుకుందాం
ALL INDIA
RELEASE BY
SRI
TIRUMALA
TIRUPATI
VENKATESWARA
FILMS
MACHO STAR
GOPICHAND
IN
విశ్వం
A SREENU VAITLA FILM
T G VISHWA PRASAD VENU DONEPUDI
VIVEK KUCHIBHOTLA KONDAL JINNA KRITHI PRASAD K.V. GUHAN
CHAITAN BHARADWAJ GOPI MOHAN BHANU - NANDU PRAVEEN VARMA AMAR REDDY KUDUMULA KIRAN KUMAR MANNE
RAVI VERMA KOLLI SUJITH KUMAR ADITYA CHEMBOLU KONGARAPI RAMBABU VAMSI SHEKAR
TIPS
TELUGU

హత్యకేసులో మరో నలుగురి అరెస్టు

నరసన్నపేట: పోలాకి మండలంలోని వనవిష్ణుపురంలో ఈనెల 8న జరిగిన టీడీపీ కార్యకర్త పాలిన వీరాస్వామి హత్యకేసులో మరో నలుగురు నిందితులను శుక్రవారం అరెస్టు చేసినట్టు సీఐ జె.శ్రీనివాసరావు తెలిపారు. తలగాన రాజు, నునెల తిరుపతిరావు, తలగాన లచ్చయ్య, తలగాన రమేష్‌ను అరెస్టు చేసినట్టు చెప్పారు. 12 మందిపై కేసు నమోదు చేయగా.. ఇప్పటి వరకు ఏడుగుర్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని తెలిపారు.

మహిళ చేతిలో పర్సు అపహరణ

టెక్కలి: టెక్కలి ఇందిరాగాంధీ కూడలి పరిధిలో శుక్రవారం సాయంత్రం ఎన్టీఆర్ కాలనీకి చెందిన కురమాన లక్ష్మి చేతిలో పర్సు పట్టుకొని వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు వెనుక నుంచి వచ్చి అపహరించారు. లక్ష్మి తన వద్ద తెగిపోయిన చైన్ అతికించేందుకు మార్కెట్‌లోకి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. పర్సులో మూడు వేల రూపాయల నగదు కూడా ఉన్నట్టు ఆమె తెలిపింది. వెంటనే ఆమె పోలీసులకు సమాచారాన్ని తెలియజేసింది. పోలీసులు ఆ ప్రాంతంలో వెతికేందుకు ప్రయత్నించినా దసరా సందడితో పట్టణం కిక్కిరిసి ఉండడంతో సీసీ కెమెరాల్లో సైతం పట్టుకోలేకపోయారు.

కొండపోరంబోకు ఆక్రమణలపై విచారణ


ఆక్రమణలు పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

శ్రీకాకుళం రూరల్: సింగుపురం పంచాయతీ పరిధిలో గల కొండపోరంబోకు స్థలాన్ని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఓ అధికారి వైసీపీ నాయకుల అండతో ఆక్రమించాడు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో సెప్టెంబరు 23న 'కొండపోరంబోకు భూమి కబ్జా' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన శ్రీకాకుళం తహసీల్దార్ గణపతిరావు భూ కబ్జాపై సర్వేయర్, వీఆర్వో, ఆర్‌ఐలను విచారణకు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవా రం సర్వేయర్, వీఆర్వో, ఆర్‌ఐలు కబ్జా స్థలాన్ని పరిశీలించి ఆక్రమణ వాస్తవమేనని నిర్ధారించారు. ఈ విషయాన్ని తహసీల్దార్‌కు తెలియజేయడంతో తక్షణం అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆయన నిర్మాణదారులకు ఆదేశించారు. లేనిపక్షంలో ఆక్రమణలు తొలగింపు చర్యలు చేపడతామని తహసీల్దారు స్పష్టం చేశారు.

మణిపాత్రునికి రోటరీ పురస్కారం


నాగేశ్వరరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం: ఎచ్చెర్ల మండలం ముద్దాడ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మణిపాత్రుని నాగేశ్వరరావు సామాజిక సేవ, విద్యారంగంలో చేస్తున్న విశేష కృషికి రోటరీ క్లబ్ ఆఫ్ ఆమదాల వలస గుర్తిస్తూ ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుచే శుక్రవారం పురస్కా రాన్ని అందజేసింది. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆమదాలవలస అధ్యక్షుడు పల్లె తేజలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, గాయకులు కుప్పిలి గోపాల కృష్ణ, ఎంసీఏ కార్యదర్శి ఎంటీవీఆర్ మూర్తి పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి


ఆందోళన చేస్తున్న గుడియా కుల సంఘ ప్రతినిధులు

సోంపేట: జలుమూరు మండలం తిమడాం గ్రామంలో నివాసం ఉంటున్న గుడియా రమణమ్మ, బాబూరావు దంపతుల ఇంటిని గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేయడం బాధాకరమని, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆ సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుడియా కులం ఒరియా మైనార్టీలు కావడంవల్లే కొందరు వ్యక్తులు చిన్నచూపు చూపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈవిషయంపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా అధికారులకు కోరారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు గుడియా లక్ష్మీనారాయణ, గుడియా నాగేంద్రసాహు, గుడియా కృష్ణ తదితరులు ఉన్నారు.

ప్లాంటేషన్ పనులు పూర్తిచేయాలి


రైతుతో మాట్లాడుతున్న పీడీ సుధాకరరావు

ఎచ్చెర్ల: ప్లాంటేషన్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ బి.సుధాకరరావు సూచించారు. ఎస్ఎస్ఆర్ పురం, జరజాం గ్రామాల్లో ప్లాంటేషన్ పనులతో పాటు, ఇంకుడు గుంతలు, హౌసింగ్ పనితీరును ఆయన శుక్రవారం పరిశీలించారు. శతశాతం ప్లాంటేషన్ జరగడంతో పాటు నాటిన ప్రతీ మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పండ్ల తోటల పెంపకంపై దృష్టిసారించాలన్నారు. నీటి కొరతను తీర్చేలా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో శోభాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

మహిషాసురమర్దనిగా దుర్గమ్మ

● కొనసాగుతున్న దసరా ఉత్సవాలు

జిల్లాలో శరన్నవరాత్రి ఉత్సవాలు సందడిగా కొనసాగుతున్నాయి. శుక్రవారం దుర్గమ్మ మహిషాసురమర్దనిగా భక్తులకు దర్శనమించ్చారు. ఆలయాలు, మండపాల వద్ద దీపారాధన, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించారు

- ఆంధ్రజ్యోతి బృందం


శ్రీకాకుళం కల్చరల్: మొండేటి వీధిలో..


ఇచ్ఛాపురం: ఇన్నేసుపేట గ్రామంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్..


పొందూరు: ఆలయ ప్రాంగణంలో దీపారాధన..


నందిగాం: దిమ్మిడిజోలలో..


కాశీబుగ్గ: ఆంజనేయ ఆలయంలో 30 రకాల పిండి వంటలతో..


శ్రీకాకుళం కల్చరల్: బాకర్‌సాహెబ్‌పేటలో..


ఎచ్చెర్ల: కుంచాలకురమయ్యపేటలో..


ఆమదాలవలస: మెట్టక్కివలసలో..


పాతపట్నం: గురండిలో సరస్వతీదేవి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గోవిందరావు


జి.సిగడాం: పెంట గ్రామంలో..

విమర్శించే హక్కు వైసీపీ నాయకులకు లేదు

● శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్

అరసవల్లి: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వనాశనం చేసిన వైసీపీ నాయకులకు ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంతో సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ విమర్శించారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో గల టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. భావనపాడులో 3,500 ఎకరాల్లో పోర్టు నిర్మాణానికి చంద్రబాబు సిద్ధమైతే, వైసీపీ ప్రభుత్వం 350 ఎకరాల భూమిని సేకరించి పోర్టు నిర్మాణం మొదలెట్టిందని, అసలు 350 ఎకరాలు పూర్తిస్థాయి పోర్టు నిర్మాణానికి సరిపోతుందా? అని ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో కొండలు మింగి నీతులు చెప్పడం సీదిరి అప్పలరాజుకే చెల్లిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూలపేట పోర్టు పోర్టు పనులకు పాత కాంట్రాక్టరు ద్వారానే చేయిస్తున్నామని, అలాగే ఆరు నుంచి ఏడు వేల ఎకరాల భూసేకరణ చేసి, విమానాశ్రయాన్ని తీసుకువచ్చి పూర్తి స్థాయి అభివృద్ధి చేసేందుకు విజన్-2047 డాక్యుమెంట్‌లో చేర్చామని తెలిపారు. అలాగే జిల్లాకు పారిశ్రామికవాడ తీసుకురావడం జరుగుతుందన్నారు. మంత్రిగా ఉండి, భూముల దోపిడీకి పాల్పడి, మత్స్యకారుల కోసం ఒకమినీ జెట్టీ కూడా నిర్మాణం చేయని సీదిరి నువ్వా కూటమి ప్రభుత్వాన్ని విమర్శించేది అని నిలదీశారు. శ్రీకాకుళంలో గల కోడి రామ్మూర్తి స్టేడియం త్వరలోనే పూర్తి చేయించి జిల్లా క్రీడాకారులకు అందుబాటులోకి తెస్తామన్నారు. నగర టీడీపీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు, నాయకులు సింతు సుధాకర్, సీర రమణయ్య పాండ్రంకి శంకర్, రమణమూర్తి, మైలపిల్లి నర్సింహమూర్తి, రెడ్డి గిరిజా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి: జేసీ



ర్యాలీని ప్రారంభిస్తున్న జేసీ తదితరులు

శ్రీకాకుళం కలెక్టరేట్: బాలికలు అన్ని రంగాల్లో రాణించి, విద్యావంతులుగా ఎదిగి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐసీడీఎస్ పీడీ బి.శాంతిశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం డే అండ్ నైట్ జంక్షన్ నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఐసీడీఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాలంలో చదువులో, ఉద్యోగాల్లో, చాలా రంగాల్లో బాలికలదే పైచేయి అవుతుండడం హర్షణీయమన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతునలు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా 'ఆడపిల్లలను కాపాడుకుందాం' పేరుతో ఉన్న పోస్టర్‌ను ఆవిష్కరించారు. అలాగే వివిధ సంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను సన్మానించి సర్టిఫికెట్లను అందజేశారు. ఆర్డీవో ప్రత్యూష, డీఎస్డీవో శ్రీధర్, పర్యాటకాధికారి నారాయణరావు, డీఐపీఆర్వో చెన్నకేశవరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలపై అవగాహన

ఇచ్ఛాపురం: జనంలోకి మనం అనే కార్యక్రమాన్ని (డాక్ చౌపల్) పట్టణంలో పోస్టల్ సబ్ పోస్టుమాస్టర్ జ్ఞానవతి, సోంపేట సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీకాంత్ పర్యవేక్షణలో నిర్వహించారు. శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి పోస్టల్ సేవలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోస్టల్ అధికారులు దీనబంధు, డేవిడ్, రాజు, కిరణ్, రమేష్, మాధవ్, ధర్మరాజు, మన్మధ, మీనా తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పేదల పక్షపాతి


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ఆమదాలవలస: ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం పేదల కోసం ఆలోచిస్తూ.. పేదల పక్షపాతిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక రైతు బజార్‌లో పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వంట నూనెల విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదలందరికీ నిత్యావసర సరుకులు అదుబాటులో ఉంచాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వంట నూనెల ధరలు పెరగడం జరిగిందని, దీనిని గ్రహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్.. పేదలకు సబ్సిడీ రేట్లతో వంట నూనెల అందించేందుకు ఈ కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే పట్టణంలోని పాలపోలమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే రవికుమార్ దర్శించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి జి.ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్, టీడీపీ నాయకులు మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, జీడి ప్రసాద్, బోర గోవిందరావు, మాజీ మున్సిపల్ చైర్మన్లు గీత, అప్పలనాయుడు, తంగి గురయ్య, నాగళ్ల మురళీధర్ పాల్గొన్నారు.

లింగాలపేటలో అన్నసమారాధన

ఎచ్చెర్ల: ఎస్ఎం పురం పంచాయతీ లిం గాలపేటలో దేవీ నవరా త్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్నసమా రాధన నిర్వహించారు. ఈ టీడీపీ జిల్లా మాజీ అధ్య క్షుడు చౌదరి నారాయణ మూర్తి, మాజీ సర్పంచ్ చౌదరి అవినాష్, మాజీ ఎంపీటీసీ గొంటి నర్సింగరావు, ఎల్.దాలప్పడు, పి.నాయుడు, గీతా పుండరి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తులుగా తీర్చి దిద్దడమే ఆర్‌ఎస్‌ఎస్ ధ్యేయం

రణస్థలం: దేశభక్తి గల పౌరులుగా తీర్చి దిద్దడమే రాష్ట్రీ స్వయం సేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) ధ్యేయమని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం విభాగం కార్యవాహ డీవీ రమణమూర్తి అన్నారు. గత వారం రోజులుగా ఎన్ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రీడా మైదానంలో ఆర్ఎస్ఎస్ ప్రాథమిక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశం కోసం ధర్మం కోసం పరితపించే సంస్థ ఇదన్నారు. యువత మంచి మార్గంలో నడిచేలా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ శిక్షణ పొందిన యువత చెడుమార్గానికి దూరంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సహకార్యవాహ వెంకటపతిరాజు పాల్గొన్నారు. అలాగే పైడిభీమవరం, కొవ్వాడ, పాతర్లపల్లి గ్రామాల్లో జరిగిన అన్నసమరాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం

టెక్కలి: ఆలయాలకు రాష్ట్ర ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి కల్పించడంతో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి టెక్కలిలో పాలభిషేకం చేశారు. ఈ మేరకు ఆలయ సంప్రదాయాల్లో ఆగమ, వైదిక వ్యవహారాల్లో ఉన్నతాధికా రులు, ఈవోలు జోక్యం చేసుకోకూడదని ఉత్తర్వులు జారీచేయడంపై హర్షం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రతినిధి రాజేష్‌తో పాటు పలువురు బ్రాహ్మణులు పాల్గొన్నారు.

టీటీడీలో చిన్నారుల నాట్య ప్రదర్శన

ఇచ్ఛాపురం: టీడీడీలో జరుగు తున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి నిర్వహించిన వా హన సేవలో పట్ట ణానికి చెందిన స్వేచ్ఛావతి నృత్య తరంగిణి కూచిపూడి నాట్య కళాకారులు సంప్రదాయ కూచిపూడి నాట్య ప్రదర్శన చేశారు. అకాడమీ అధ్యక్షుడు గోవింద్, నాట్య గురువు మంగి లక్ష్మి తదితరుల పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు

శ్రీకాకుళం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఆనందంగా దసరా పండగ జరుపుకోవాలని కోరారు. నిత్యావసరాలను రాయితీపై ప్రభుత్వం అందించిందని.. ఇకపై ప్రతి కార్యక్రమంలో ప్రజలు విజయం సాధించాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీకాకుళం, ఇచ్ఛాపురం, పాతపట్నం, పలాస, ఆమదాలవలస, ఎచ్చెర్ల, నరసన్నపేట ఎమ్మెల్యేలు గొండు శంకర్, బెందాళం అశోక్, మామిడి గోవిందరావు, గౌతు శిరీష, కూన రవికుమార్, నడుకుదిటి ఈశ్వరరావు, బగ్గు రమణమూర్తి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాద్ అహ్మద్ ఖాన్ జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

● **శ్రీకాకుళం క్రైం:** దసరా పండుగ మంచి విజయానికి చిరునామాగా మారాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జిల్లా ప్రజలకు ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి శుక్రవారం వి యదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా, సుఖసంతోషాలతో దసరా పండుగ చేసుకోవాలని, జిల్లా ప్రజలు ప్రారంభించిన ప్రతీ పని వియవంతం కావాలని ఎస్పీ ఆకాంక్షించారు.

కేజీబీవీల్లో పోస్టులకు దరఖాస్తులు

సరుబుజ్జిలి: జిల్లాలో పలు కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులకు మండలవాసులు ఎవరైనా అర్హత ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈవో డి.బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ఏడో తరగతి చదువుకొని వయస్సు 21 నుంచి 47 మధ్య కలిగిన మహిళలు ఈ నెల 15వ తేదీలోగా మండల విద్యాశాఖ కార్యాలయానికి జెరాక్స్ పత్రాలపై గజిటెడ్ అధికారి సంతకంతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

అరసవల్లి: నగరంలోని అరసవల్లికి చెందిన వడ్డి కల్యాణి హృద్రోగ సమస్యతో బాధపడుతుంది. ఈ విషయం తెలుసుకుని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి పరిస్థితిని వివరించగా.. వెంటనే స్పందించి ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,05,452 చెక్కును పంపించారు. ఈ చెక్కును శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ లబ్ధిదారులకు నగరంలోని 80 అడుగుల రోడ్డులో గల టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న మాజీ స్పీకర్

ఆమదాలవలస: పాలపోలమ్మ గుడి సమీపంలో దసరా ఉత్సవాల్లో భాగంగా పట్టణ వర్తక సంఘం ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని మాజీ స్పీకర్, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు తమ్మినేని సీతారాం శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పది మందిపై కేసు నమోదు

పాతపట్నం: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో సారా తరలిస్తూ పది మంది పట్టుబడినట్టు ఎస్ఐ బి.లావణ్య తెలిపారు. పాతపట్నం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ఆటోలో సారా తరలిస్తూ దొరికిపోయినట్టు తెలిపారు. పట్టుబడిన నిందితులను కోర్టులో హాజరుపరచగా నిందితులకు 14రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. అలాగే స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో లావేరు మండలం మురపాక గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు సారా తరలిస్తూ పట్టుబడినట్టు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా 14రోజులు రిమాండ్ విధించినట్టు ఆమె తెలిపారు.

తెలంగాణ డీఎస్సీ ఫలితాల్లో కంచిలి విద్యార్థికి 9వ ర్యాంకు

కంచిలి: పురుషోత్తపురం పంచాయతీ బురదపాడు గ్రామానికి చెందిన బుడ్డేపు తారకేష్ తెలంగాణ డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీ విభాగంలో 9వ ర్యాంకు సాధించాడు. గ్రామానికి చెందిన వ్యవసాయకూలీలు బుడ్డేపు చంద్రశేఖర్, నీలమ్మలకు తారకేష్ ద్వితీయ కుమారుడు తారకేష్. ఎంఎస్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు చదివాడు. అనంతరం కంచిలిలో ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ పూర్తిచేసి, రాజమండ్రి బొమ్మూనూరు ప్రభుత్వ డైట్ కళాశాలలో చదివాడు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాలో ఎస్‌జీటీ పోస్టుకు పరీక్ష రాసి ప్రతిభ చూపాడు.

మార్కెట్‌లో విజయదశమి సందడి



టెక్కలి/నరసన్నపేట/పలాస/నందిగాం: జిల్లాలోని టెక్కలి, పలాస, నరసన్నపేట తదితర పట్టణ ప్రాంతాల్లో శుక్రవారం మార్కెట్‌ల్లో విజయదశమి సందడి కనిపించింది. చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుంచి కొనుగోలుదారులు పెద్ద సంఖ్యలో రావడంతో టెక్కలి, పలాసలో ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టకపోవడంతో వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు.

టెక్కలిలో ఆక్రమణలపై చర్యలు

● మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

టెక్కలి: టెక్కలిలో పలు ప్రభుత్వ స్థలాలు గత ఐదేళ్లలో ఆక్రమణలకు గురికావడంపై చర్యలు ప్రారంభిస్తామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.పట్టణంలోని శ్రీనివాస్‌నగర్ లోతట్టు ప్రాంతం కావడంతో తరచూవరదనీటితో మునిగిపోతుండడంతోప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు పలు శాఖల అధికారులతో అచ్చెన్నాయుడు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. సైనిక్‌నగర్ ప్రాంతంలో గల కాలువలను కూడా పరిశీలించారు. చిన్నబజారులో గల రెవెన్యూ స్థలంపై తహసీల్దార్ దిలీప్‌చక్రవర్తితో మాట్లాడారు.అనంతరం ఎన్టీఆర్ కాలనీలో విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్లలో టెక్కలి సర్వనాశనమైందని, 20ఏళ్ల వెనక్కు వెళ్లిందని ఆరోపించారు.పట్టణంలోఖాళీస్థలాల యజమానులకు సమాచారమిచ్చి గోతులు పూడ్చి పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుక రెవెన్యూపోలీస్ యంత్రాంగంతో కమిటీ వేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, పినకాన అజయ్‌కుమార్, ఎల్ఎల్ నాయుడు, చాపర గణపతి, లవకుమార్, కామేసు, రాము, కింగ్, లాడి శ్రీనివాస్, దోని బుజ్జి, దల్లి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.



శ్రీనివాస్‌నగర్‌లో పరిశీలిస్తున్న అచ్చెన్నాయుడు

వైద్యులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలి

● నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదేశం



హాజరుపట్టికను పరిశీలిస్తున్న రమణమూర్తి

నరసన్నపేట: సెలవు దరఖాస్తు లేకుండా గైర్హాజరైన వైద్యులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆసుపత్రి పరిపాలన సూపరింటెండెంట్ ఏవీ రమణమూర్తికి స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదేశించారు. శుక్రవారం నరసన్నపేటలోని వందపడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. తొలుత ఆసుపత్రిలో విధులు నిర్వహించే ఉద్యోగులు, వైద్యులు, స్టాఫ్‌నర్సులు హాజరు పట్టీను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి ప్రహరీ నిర్మాణం, డ్రైనేజీల ఏర్పాటుపై పీఆర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, శిమ్మ చంద్రశేఖర్, చిట్టిబాబు, పీస కృష్ణ పాల్గొన్నారు.

చంద్రబాబుపై విమర్శలు మానుకోవాలి: శిరీష

పలాస: విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడని, వైసీపీకి 11 సీట్లు ఇచ్చిన ప్రజలు రానున్న రోజుల్లో అవి కూడా లేకుండా తీర్పు ఇవ్వడం ఖాయమని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని విమర్శలు మానుకోవాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హితవుపలికారు. శుక్రవారం పలాసలో విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ వరదలసమయంలో చంద్రబాబునాయుడు చేసిన సహాయంపై పొగడ్తలతో ముంచెత్తుతుంటే వైసీపీ నాయకులు బురద చల్లే కార్యక్రమాలను చేస్తున్నారని.విమర్శలు మానుకోకపోతే తగురీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ప్రభుత్వం అక్కడి ప్రజలకుఅందించిన సేవలపై వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో వరదల సమయంలో పరదాలు, హెలీకాప్టర్ సంస్కృతి ఉండేదని, నేడు చంద్రబాబు నాయుడు నేరుగా ప్రజల వద్దకే వెళ్లి సహాయం చేశారని తెలిపారు.

విజయదశమి పూజలకు ఏర్పాట్ల పరిశీలన

పాతపట్నం: పాతపట్నంలోని నీలమణిదుర్గ ఆలయంలో విజయదశమి పురస్కరించుకుని శనివారం వాహన పూజలకు వేలాది మంది భక్తులు రానుండడంతో ఏర్పాట్లను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని పోలీస్, దేవదాయశాఖ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట పైల బాబ్జీ, సైలాడ సతీష్ ఉన్నారు. కాగా బగదళ, గురండిలో సరస్వతీదేవి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఆయా ఆలయకమిటీ నిర్వాహకులకు రూ.15వేలు చొప్పున అందజేశారు. అనంతరం పాతపట్నంలో ఓంశాంతి ఆధ్వర్యంలో జరిగిన దసరావేడుకల్లో పాల్గొన్నారు. వేడుకల నిర్వాహణకు రూ.10వేలు అందజేశారు.

ప్రణవి డిగ్రీ కళాశాలకు దూర విద్యాకేంద్రం మంజూరు



మంజూరైన సైన్స్ గ్రూపుల వివరాలు తెలియజేస్తున్న చైర్మన్ పరమేశ్వరరావు

టెక్కలి: నౌపడా ఆర్ఎస్ దరి ప్రణవి డిగ్రీ కళాశాలకు పీజీ విభాగంలో సైన్స్ కోర్సులకు సంబంధించి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం నిర్వహణకు అనుమతి లభించిందని కళాశాల చైర్మన్ డాక్టర్ పరమేశ్వరరావు తెలిపారు.ఈమేరకు శుక్రవారం మంజూరైన సైన్స్ గ్రూపుల వివరాలను తెలియజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే కళాశాలలో పీజీ, యూజీ విభాగాల్లో ఆర్ట్స్‌గ్రూపుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని చెప్పారు. ఎమ్మెస్సీ గణితం, కెమిస్ట్రీ, ఫిజిక్స్, జువాలజీ, బోటనీ, కంప్యూటర్‌సైన్స్, సైకాలజీ, స్టాటస్టిక్స్, మైక్రోబయాలజీ వంటి కోర్సులకు యూజీసీ, డెబ్ అనుమతులు లభించాయని తెలిపారు. వివరాలకు 6300674471 ఫోన్‌నెంబరుకు సంప్రదించాలని కోరారు. ఆయనతో పాటు డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్, ప్రిన్సిపాల్ రుక్మంధరరావు ఉన్నారు.

మీ ఇల్లయితే ఇలాగే ఉంచుతారా?

● జిల్లా కేంద్రాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేసిన ఆర్డీవో కృష్ణమూర్తి

టెక్కలి: 'మీ ఇల్లయితే ఇలాగే ఉస్తారా, స్టోర్‌రూమ్ పరిశుభ్రత ఇలాగే నిర్వహిస్తారా అని' ప్రసూతి విభాగంలో స్టోర్ ఇన్‌చార్జి ఏఎన్ఎంపై ఆర్డీవో ఎం. కృష్ణమూర్తి అసహనం వ్యక్తంచేశారు. శుక్రవారం టెక్కలిలోని జిల్లా కేంద్రాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేశారు. ప్రసూతి విభాగంలో సీసీ కెమేరాలు అదనంగా అమర్చాలని సూపరింటెండెంట్ సూర్యారావుకు ఆదేశించారు.ఆసుపత్రిలో పలవార్డులు కంపు కొడుతున్నాయని, మరుగుదొడ్ల పరిస్థితి దారుణంగా ఉన్నాయని, ఇదే పరిస్థితి కొనసాగితే ఉపేక్షించేది లేదని, పరిశుభ్రతగా ఉండకపోతే చర్యలు తప్పవని శానిటేషన్ సూపర్‌వైజర్‌కు స్పష్టంచేశారు. రక్తపరీక్షల ల్యాబ్ వద్ద రోగులు ఉండేందుకు కుర్చీలు లేకపోవడంతో ప్రశ్నించారు.డెంగ్యూ, మలేరియా రికార్డులు పరిశీలించి ఎక్కడెక్కడ పాజిటివ్ రోగులు నమోదయ్యారో ఆయా ప్రాంతాల పీహెచ్‌సీలకు ఎందుకు సమాచారం ఇవ్వడం లేదని అక్కడ సిబ్బందిని నిలదీశారు. రోగులకుఇచ్చే భోజనం పరిశీలించి అన్నం గట్టిగా ఉండడంపై డైట్ ఇన్‌చార్జికి ప్రశ్నించారు. ఆసుపత్రిలో రోగులకు ఆహారం వండేందుకు డొమస్టిక్ సిలిండర్లు ఉండడం గుర్తించారు. కమర్షియల్ సిలిండర్లు వినియోగించకపోవడంపై ఆరాతీశారు. రక్తనిల్వలపై ఇన్‌చార్జిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఇచ్చే మందుల ఇండెంట్ వివరాలు, రికార్డులు నిర్వహణ, చిన్నపిల్లల వార్డు, ఇంక్యుబేటర్ సెంటర్ పరిశీలించారు.



జిల్లా కేంద్రాసుపత్రిలో సిబ్బందితో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

భవిష్యత్ తరాలకు రతన్‌టాటా ఆదర్శం

భవిష్యత్ తరాలకు రతన్‌టాటా ఆదర్శప్రాయుడని వక్తలు తెలిపారు. పారిశ్రామికవేత్త, టాటాగ్రూప్ గౌరవాధ్యక్షుడు రతన్‌టాటా మృతిచెందడంతో శుక్రవారం జిల్లాలో ఆయన చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.

పలాస: పలాస టీడీపీ కార్యాలయంలో రతన్‌టాటా సంతాప సభను నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌతు శిరీష, ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, పీరుకట్ల విఠల్‌రావు, గాలి కృష్ణారావు, గురిటి సూర్యనారాయణ, దువ్వాడ శ్రీకాంత్, సప్ప నవీన్, జోగ మల్లి,మోహనరావు, మల్లా శ్రీనివాస్, దేవుడు,శంకర్ పాల్గొన్నారు.

● **నరసన్నపేట:** టాటా సంస్థల అధినేత రత్నటాటా మృతి దేశానికి తీరని లోటు అని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో రతన్‌టాటా చిత్రపటానికి పూలమాలవేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, భైరి భాస్కరరావు, కింజరాపు రామారావు, గొద్దు చిట్టిబాబు, బెవర రాము, బగ్గు అప్పారావు పాల్గొన్నారు.



పలాస: టాటా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

జిల్లాస్థాయి కబడ్డీ విజేత శ్రీకాకుళం



శ్రీకాకుళం జట్టు సభ్యులకు ట్రోఫిని అందజేస్తున్న నిర్వాహకులు

వజ్రపుకొత్తూరు: మండలంలోని ఉద్దాన రామకృష్ణాపురంలో మూడురోజులుగా జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో శ్రీకాకుళం జట్టు విజేతగా నిలిచింది. మొత్తం 110 జట్లు పాల్గొనగా ద్వితీయ, తృతీయ, నాలుగు, ఐదో స్థానాల్లో అమలపాడు, శ్రీకాకుళం కేఆర్‌స్టేడియం, జీఎంపల్లి, శ్రీకాకుళం గల్లీబాయ్స్ జట్లు నిలిచాయని నిర్వాహకులు చెప్పారు. విజేతకు రూ.30వేలుతో పాటు జ్ఞాపిక, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జట్లకు రూ.25, 20 వేలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చింత హేమారావు, మాజీ సర్పంచ్ చింత నారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలకు బొడ్డపాడు విద్యార్థి



సాహిల్‌కుమార్

పలాస రూరల్: మండలంలోని బొడ్డపాడు జడ్పీ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి రాపాక సాహిల్‌కుమార్ అండర్-14 విభాగంలో స్కూల్‌గేమ్స్‌లో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ రాంజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబరు 5,6,7 తేదీల్లో కొనసీమ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ గేమ్స్‌లో పాల్గొనున్నట్లు చెప్పారు.ఈ మేరకు సాహిల్ కుమార్ ఎంపికకావడంతో హెచ్‌ఎం వీర్రాజు, ఇతర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.

చెరువులు ఆక్రమిస్తే చర్యలు: ఆర్డీవో

జలుమూరు: చెరువులు, ప్రభుత్వ పోరంబోగు భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష హెచ్చరించారు. శుక్రవారం చిన్నదూగాం కాకర్లచెరువు ఆక్రమణలను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఆమె వెంట తహసీల్దారు జె.రామారావు, డీటీ మధుబాబు, ఆర్ఐ కిరణ్, మండల సర్వేయరు నాగేశ్వరరావు ఉన్నారు.



చెరువు రికార్డులు పరిశీలిస్తున సాయి ప్రత్యూష

తహసీల్దార్‌గా రామారావు

జలుమూరు: జలుమూరు తహసీల్దార్‌గా జన్ని రామారావు బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా పనిచేసిన ఆయన ఇక్కడకు వచ్చారు. ఇక్కడ తహసీల్దార్ లక్ష్మీనారాయణను ఆర్డీవో కార్యాలయానికి బదిలీ చేశారు.

కొత్తమ్మతల్లి ఆలయంలో పూజలు

కోటబొమ్మాళి: స్థానిక కొత్తమ్మతల్లిని శుక్రవారం మాజీ మంత్రి, టీడీపీనాయకులు గౌతు శివాజీ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఈవో వాచకర్త రాధాకృష్ణ స్వాగతం పలికారు. పురోహితులు సుసరాపు గణపతిశర్మ, లక్ష్మికాంతం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, టీడీపీ మండలాధ్యక్షుడు బోయిన రమేష్, కోరాడ గోవిందరావు, దేవాది సింహాదమ్మ పాల్గొన్నారు. అలాగే శ్రీకాకుళం విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావు అమ్మవారిని దర్శించుకున్నారు.

దువ్వాడ శ్రీనివాస్‌ను అరెస్టు చేయాలి

టెక్కలి: తిరుమలలో వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, మాధురి నిబంధనలు ఉల్లంఘించడంతో అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ అధ్యక్ష, కార్యదర్శులు బోకర నారాయణరావు, అక్కురాడ లోకనాథం ఒక ప్రకటనలో కోరారు. వారిద్దరూ సమాజానికి, మహిళలకు ఎటు వంటి సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నారో బహిర్గతంచేయాలని డిమాండ్ చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీయడంతో కేసు నమోదుచేయాలని కోరారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

కాశీబుగ్గ: ఈనెల 16న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం కాశీబుగ్గలో చలో ఢిల్లీ కార్యక్రమం గోడపత్రికను జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు పూడి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిరుద్యోగులపై అవలంబిస్తున్న మొండి వైఖరి నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు తంగుడు వీర్రాజు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన

నరసన్నపేట: మండలంలోని కోమర్తిలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఎస్ఎన్‌పీ, సీఎస్‌సీ ప్రాజెక్టు ఆధ్వర్యంలోఇంటిన్సిఫైడ్ కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్, హెచ్‌ఐవీ నిర్మూలనపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యాక్రమంలో సమన్వయకర్త రాం ప్రసాద్, చంద్రశేఖర్, లక్ష్మణరావు అంగన్‌వాడీకార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీటీపీసీ చైర్మన్‌కు అభినందన

పలాస: ఏపీటీపీసీ చైర్మన్‌గా బాధ్యత స్వీకరించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావుకు జీడి కార్మిక సంఘ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి, కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, కోశాధికారి కోనారి రాము, గౌరవాధ్యక్షుడు బొంపల్లి సింహాచలం శుక్రవారం అభినందించారు. కాశీబు గ్గకు చెందిన వైద్యులు పొందల జగదీష్, కాళింది, యూనియన్‌బ్యాంక్, స్టేట్‌బ్యాంక్ ఇండియా మేనేజర్ రాంబాబుతో పాటు సిబ్బంది బాబూరావుకు సత్కరించారు.

నందిగాంలో తపాలా వారోత్సవాలు

నందిగాం: నందిగాం సబ్‌పోస్టుమాస్టర్ కె.షణ్ముఖరావు ఆధ్వర్యంలో తపాలావారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పోస్టల్ శాఖ అమలుచేస్తున్న నెలవారీ పొదుపు, బీమా పథకాలపై టెక్కలి సహాయ పోస్టల్ సూపరింటెండెంట్ డీవీఎస్ ప్రతాప్‌కు మార్ వివరించారు.

ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం
శనివారం • 12 అక్టోబరు 2024

నేడు విజయదశమి

దేవీ నవరాత్రులు

నేటి అలంకారం
శ్రీరాజరాజేశ్వరీ దేవి
ఆశ్వయుజ శుద్ధ నవమి/దశమి (విజయదశమి)- శనివారం



శరన్నవరాత్రి మహోత్సవాల్లో... చివరి రోజైన విజయ దశమి నాడు విజయవాడ కనకదుర్గమ్మ శ్రీరాజరాజేశ్వరీ దేవిగా దర్శనమిస్తారు. ఆమె సకల భువన బ్రహ్మాండాలకు అధిదేవత. షోడశ మహామంత్ర స్వరూపిణి అయిన శ్రీరాజరాజేశ్వరిని మహాత్రిపుర సుందరిగా, అపరాజితాదేవిగా భక్తులు ఆరాధిస్తారు. అపరాజితాదేవి పేరు మీద 'విజయదశమి' ఏర్పడింది. విజయాన్ని సాధించింది కాబట్టి 'విజయ' అని అంటారు. పరమ శాంత స్వరూపంతో, చిరునవ్వులు చిందిస్తూ, చెరుకుగడ చేతితో పట్టుకుని ఆమె దర్శనమిస్తుంది. మణిద్వీపంలో శ్రీపురంలో నివాసం ఉండే ఆమెను 'చింతామణి'గానూ పిలుస్తారు. పరమేశ్వరుడి అంకం ఆసనంగా... ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను భక్తులకు ఆమె అనుగ్రహిస్తుంది. మాయామోహితమైన మానవ చైతన్యాన్ని యోగమూర్తిగా ఉద్దీపనం చేస్తుంది. అనంత శక్తి స్వరూపమైన శ్రీ చక్రానికి అధిష్ఠాన దేవత అయిన శ్రీ రాజరాజేశ్వరీ దేవిని పూజిస్తే సమస్త శక్తులూ సమకూరుతాయనీ, మనసారా కొలిస్తే బ్రహ్మజ్ఞానాన్ని ఆమె కలుగజేస్తుందనీ నమ్మిక. దసరా ఉత్సవాల సంపూర్ణ పుణ్యాన్ని భక్తులందరికీ అందించే చల్లని తల్లి దుర్గమ్మను రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో దర్శిస్తే సకల శుభాలు, విజయాలు లభిస్తాయన్నది భక్తుల విశ్వాసం. అమ్మవారిని ఎరుపు రంగు గాజులతో అలంకరించి, కుంకుమార్చన చేయడం శ్రేష్ఠం.

నైవేద్యం: పరమాన్నం, ఆరు రుచులతో కూడిన (షడ్రసోపేత) పదార్థాలు
అలంకరించే చీర రంగు: ఆకుపచ్చ, తెలుపు
వేటితో అర్చించాలి: ఎర్రటిపూలు
పారాయణ చెయ్యాల్సినవి: లలితా సహస్రనామం

వాటిని గెలవాలి!

పురాణపరంగానే కాకుండా సాంస్కృతికంగానూ ప్రాముఖ్యం ఉన్న పండుగ విజయదశమి. చెడుపై మంచి గెలిచిన రోజుగా దసరా పండుగను ఘనంగా నిర్వహిస్తారు. మానవులు కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు అనే అరిషడ్వర్గాలను జయించాలనీ, అదే ఈ విజయదశమి పండుగలోని అంతరార్థమనీ పెద్దలు చెబుతారు. విజయదశమి నాడు ఏది ప్రారంభించినా విజయం తథ్యం అనే విశ్వాసం ఉంది.

శమీ శత్రు వినాశినీ...

శమీ వృక్షం (జమ్మి చెట్టు)లో అపరాజితా దేవి కొలువై ఉంటుందని విశ్వాసం. విజయదశమి రోజున అపరాజితా దేవిని శమీవృక్షం వద్ద పూజించే సంప్రదాయం ఉంది. ఉద్భవించిన పవిత్రమైన దేవతా వృక్షాల్లో జమ్మి చెట్టు ఒకటని చెబుతారు. రావణ సంహారానికి ముందు శ్రీరాముడు శమీ వృక్షానికీ, అపరాజితా దేవికీ పూజలు ఆచరించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. పాండవులు అజ్ఞాతవాసం ముందు తమ ఆయుధాలను శమీ వృక్షం మీద దాచారనీ, అజ్ఞాతవాసం ముగిశాక వాటిని తిరిగి తీసుకున్నారనీ మహాభారతంలో కథ ఉంది.



దసరా నాడు...

శమీ శమయతే పాపం శమీ శత్రువినాశిని అర్జునస్య ధనుర్ధారి రామస్య ప్రియదర్శిని... అనే శ్లోకం పఠించి, జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తే... శత్రు భయం తొలగి విజయం చేకూరుతుందనీ సకల కార్యసిద్ధి కలుగుతుందనీ పెద్దలు చెబుతారు.

శుభప్రదం పాలపిట్ట దర్శనం

దసరా పండుగలో శమీ వృక్షంతో పాటు పాలపిట్టకు ఉన్న ప్రాధాన్యం కూడా ఎక్కువే. పాలపిట్టను పవిత్రంగా భావించడం వెనుక ఉన్న జానపద గాథ ప్రకారం... పాండవులు అరణ్యవాసం, అజ్ఞాతవాసం పూర్తి చేసి తిరిగి వస్తూ ఉండగా, వారికి పాలపిట్ట కనిపించింది. వారు దాన్ని చూసినప్పటి నుంచీ వరుసగా అన్నీ విజయాలే కలిగాయట! అందుకే విజయ దశమి రోజున పాలపిట్టను దర్శించడం శుభప్రదంగా భావిస్తారు. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో పాలపిట్టను భక్తిప్రపత్తులతో ఆరాధిస్తారు.



తెలుగు వారికి పండగలంటే ఎంత ముఖ్యమో.. ఆ పండగల సందర్భంలో చేసే వంటలు కూడా అంతే ముఖ్యం. పండుగల సందర్భంగా చేసుకొనే అనేక వంటలను మన పూర్వీకులు గ్రంథస్తం చేశారు. అలాంటి కొన్ని అరుదైన వంటలను దసరా పండగనాడు చేసుకోవటానికి వీలుగా మీకు అందిస్తున్నాం..



దసరా వేళ

వంటిల్లు

అరుదైన వంటలు

సరడాల పాసెం

క్రీ.శ. 1800 నాటి 'వెంకటాచల విహార శతకం'లో 'సరడాల పాసెం' అనే వంటకం ప్రస్తావన ఉంది. సంస్కృతంలో వంకీల నెక్లెస్ శరణ్ణ అంటారు. బహుశా అందుకే వెంకటాచల కవి తెలుగులో దీనిని తెలుగులో 'సరదు' అన్నారు. సరడాల పాసెం అంటే వంకీల దండలాగా ఒత్తి వండిన పాలతాలికల్లాంటి వంటకం. శ్రీనాథుడు రాసిన 'చిరువడముల పాయసం' కూడా ఇదే కావచ్చు. వడములంటే తాళ్ళు. సన్నని తాళ్లలా ఒత్తి కలిపితే చిరువడముల పాయసం.

కావాల్సిన పదార్థాలు
సగ్గుబియ్యం- ఒక కప్పు, బియ్యపు పిండి- రెండు కప్పులు, బెల్లం పొడి- ఒక కప్పు, పాలు- ఒక లీటరు, డ్రైఫ్రూట్స్- తగినన్ని, నెయ్యి- తగినంత ఏలకుల పొడి- ఒక చెంచా, నీళ్లు- తగినన్ని

తయారీ విధానం
- ముందుగా సగ్గుబియ్యాన్ని బాగా కడిగి - రెండు గంటలు నానబెట్టాలి.
- ఒక మూకుడులో నెయ్యిని కాచి.. దానిలో డ్రైఫ్రూట్స్‌ను వేసి వేయించాలి. వాటిని బయటకు తీసి ఒక ప్లేటులో చల్లార్చాలి.
- ఆ మూకుడులోనే సగం కప్పు బెల్లం పొడి, నీళ్లు కలిపి లేత పాకం పట్టాలి. దానిలో కప్పు బియ్యం పొడి వేసి ముద్దగా చేయాలి.
- ఇలా చేసిన ముద్దను సన్నని దారపు పోగుల్లా ఒత్తుకోవాలి. వీటిని కొద్ది సేపు ఆరనివ్వాలి.
- మరో గిన్నెలో పాలను బాగా మరిగించాలి. ఈ పాలలో సగ్గు బియ్యం వేసి ఉడికించాలి. ఇలా ఉడికిన పాలలో మిగిలిన సగం కప్పు బెల్లం వేయాలి.
- ఈ మిశ్రమం చిక్కపడుతున్న సమయంలో దానిలో ముందుగా చేసి ఉంచిన బియ్యపు తాలికలను వేయాలి. ఆ తర్వాత డ్రైఫ్రూట్స్‌ను వేయాలి.



జాగ్రత్తలు
- బెల్లం పాకం పట్టే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. పాకం ముదిరితే తాలికలు చేయటం చాలా కష్టమయిపోతుంది.
- పాలను ఎంత ఎక్కువగా కాస్తే- అంత చిక్కని పాసెం తయారవుతుంది.

ఆవపచ్చడి



జాగ్రత్తలు
- ఆవాలను సన్నటి సెగ మీద వేయించాలి. ఎక్కువ వేడి తగిలితే ఆవాలు మాడిపోతాయి.
- కొందరు ఈ పచ్చడిలో తాలింపు పెడతారు. తాలింపు పెట్టకపోయినా తినటానికి చాలా బావుంటుంది.

ఆహారాన్ని సులభంగా అరిగించే శక్తి ఆవపచ్చడికి ఉంది. అందుకే ఒకప్పుడు పండగ రోజుల్లో ఆవపచ్చడిని తప్పనిసరిగా చేసేవారు. "ముకు మండై యేర్చు నావం జిగుర్కొను పచ్చళ్ళు" అంటూ రాయల వారు ఆముక్తమాల్యదలో ఆవకూరనీ, ఆవపచ్చడినీ జలుబు నీళ్ల వదిల్చే ముక్కుమందుగా అభివర్ణించాడు. "మిసిమి కలిగిన బంగారపు రంగు పుల్లపెరుగులో ఆవపిండి కలిపి తాలింపు పెట్టిన ఆవపెరుగుపచ్చడిని అతిథులు ఆస్వాదిస్తూ దాన్ని జుర్రుకోగానే.. ఆ ఘాటుకి మూర్ఛాలదిరి, ఒర్రదనం నషాలానికి అంటిందనీ.. ముక్కుల్లోంచి పొగలు వెడలినాయనీ" అంటాడు శ్రీనాథుడు. అలాంటి ఆవపచ్చడి ఎలా చేయాలో చూద్దాం..

కావాల్సిన పదార్థాలు
ఆవాలు- రెండు చెంచాలు, కూరముక్కలు- మూడు కప్పులు, కొబ్బరి తురుము- రెండు చెంచాలు, పెరుగు- మూడు కప్పులు, తరిగిన కొత్తిమీర- రెండు స్పూనులు, ఉప్పు- తగినంత

తయారీ విధానం
- ఆవాలను దోరగా వేయించి.. వాటిని మిక్సీలో పొడి చేయాలి.
- కూరముక్కలను నీళ్లలో కానీ కుక్కర్‌లో కానీ మెత్తపడేదాకా ఉడకపెట్టాలి. ఆ తర్వాత బయటకు తీసి చల్లార్చాలి.
- ఒక గిన్నెలో చల్లారిన కూరముక్కలు, పెరుగు, కొత్తిమీర, కొబ్బరి తురుము, ఉప్పు వేసి బాగా కలపాలి. దీనిలో ఆవాల పొడిని కలపాలి.
- ఈ పచ్చడిని గంట సేపు మూతపెట్టి మగ్గనివ్వాలి. దీని వల్ల ఆవ ఘాటు పచ్చడి అంతా వ్యాపిస్తుంది.

అంగరొల్లెలు

'అంగ' అంటే కాల్చు, కప్పు అని రెండర్థాలున్నాయి. ఒల్లె అంటే మృదువైనదని అర్థం. మంటలో కాల్చిన తర్వాత మృదువుగా ఉండే తత్వం ఉంది కాబట్టి శ్రీనాధుడు వీటిని అంగర పూవియలు అన్నాడు. ఉత్తర భారత దేశంలో వీటిని చోఖాబాటీ అంటారు. వీటిని వంకాయ బజ్జీ పచ్చడితో కలిపి తింటారు.

కావాల్సిన పదార్థాలు
శనగపిండి- ఒక కప్పు, జీలకర్ర- అర స్పూను, వాము- పావు స్పూను, ఎర్రకారం- ఒక స్పూను, సన్నగా తరిగిన అల్లం- అర స్పూను, పచ్చిమిర్చి- ఒక స్పూను, వెల్లుల్లి- రెండు రెబ్బలు, సన్నగా తరిగిన కొత్తిమీర- ఒక స్పూను, సైందవ లవణం- పావు స్పూను, నిమ్మ రసం- రెండు స్పూనులు, నెయ్యి- తగినంత, నీళ్లు- తగినన్ని

తయారీ విధానం
- శనగపిండిని నీళ్ల పోసి గట్టిగా కలిపి చిన్న చిన్న ఉండలుగా చేయాలి.
- జీలకర్ర, వాము, ఎర్రకారం, అల్లం, పచ్చిమిర్చి, వెల్లుల్లి, కొత్తిమీర, సైందవ లవణం, నిమ్మరసంలను ఒక గిన్నెలో వేసి స్పూనుతో మెత్తగా చేయాలి.
- శనగపిండి ఉండలను పూరీల మాదిరిగా ఒత్తాలి. వీటిలో తయారుచేసిన మిశ్రమాన్ని పెట్టి- చిన్న చిన్న ఉండలుగా చేయాలి. వీటికి నెయ్యి రాయాలి.
- ఈ ఉండలను బొగ్గు మీద కాల్చాలి. ఒక వేళ బొగ్గులు లేకపోతే గ్యాస్‌స్టవ్ మీద గ్రిల్ పెట్టి సన్నటి మంటపైన కాల్చాలి.
- కాల్చిన తర్వాత పైన నల్లగా ఒక పొర ఏర్పడుతుంది. ఆ పొరను వలిచి తినాలి.



జాగ్రత్తలు
- శనగపిండిని కలిపే సమయంలో ఉండలు లేకుండా చూసుకోవాలి.
- అంగరొల్లెలను కాల్చే సమయంలో జాగ్రత్తగా ఉండాలి. ఎక్కువ మంటపై కాలిస్తే బొగ్గులా మారిపోతుంది.



చెఫ్: **వి.నగేష్**
వివాహ భోజనంబు
జూబ్లీహిల్స్, హైదరాబాద్
99899 61488



అలనాటి కథ

నాకు తెలిసిన రతన్ టాటా!

గురువారం ఉదయం మామూలుగానే లేచా.. లేచిన వెంటనే పత్రికలు చూడటం అలవాటు. పేపరు తెరిచిన వెంటనే 'రతన్ టాటా ఇక లేరు' అనే హెడ్డింగ్ కనిపించింది. ఒక్క నిమిషం షాక్ తగిలినట్లు అనిపించింది. వెంటనే ప్రిన్సెస్ ఏస్రాకు మెసేజ్ పంపించాను. తనకు కూడా ఆ దుర్వార్త తెలియదు అనుకుంటా! షాక్ తింది. రతన్ టాటాతో మా అనుబంధం ఈనాటిది కాదు.



మాకు ముంబాయిలో ప్యాలెస్ ఉంది. ఈ ప్యాలెస్‌లో నాన్న రాజా ధన్‌రాజ్‌గిరి పార్టీలు ఇస్తూ ఉండేవారు. ఈ పార్టీలకు ముంబాయిలో ఉన్న రాజ కుటుంబీకులు, పార్సీ వాణిజ్యవేత్తలు, రాజకీయ నాయకులు- ఇలా అనేక మంది హాజరవుతూ ఉండేవారు. ఇలా నాకు జేఆర్‌డీ టాటా తెలుసు. ఆయన భార్య కూడా తెలుసు. ఆమె అప్పుడప్పుడు మమ్మల్ని వాళ్లింటికి మధ్యాహ్న భోజనాలకు పిలిచేది. మంచి పార్సీ వంటలు వండించి పెట్టేది. జేఆర్‌డీ ద్వారా మాకు నోవెల్ టాటా, ఆయన భార్య సినోమి కూడా తెలుసు. వారితో పాటుగా రతన్ టాటా కూడా పరిచయం ఏర్పడింది. ఆ రోజుల్లో ముంబాయి- ఇప్పుడున్నంత హడావిడిగా ఉండేది కాదు. సాయంత్రాలు అనేక మంది బీచ్ ఒడ్డున కూర్చుని స్నేహితులతో కబుర్లు చెప్పుకుంటూ ఉండేవారు. నేను కూడా అప్పుడప్పుడు స్నేహితులతో కలిసి బీచ్‌లకు వెళ్తూ ఉండేదాన్ని. ఆ సమయంలో నాకు ఉన్న స్నేహితురాలు లీనా భక్తావర్‌లో ఒక ఫ్లాట్‌లో నివసించేది. ఆ ఫ్లాట్లలోనే రతన్ కూడా నివసించేవాడు. లీనా దగ్గరకు వెళ్లినప్పుడు ఎదురుపడేవాళ్లం. మాట్లాడుకొనేవాళ్లం. ఇక నా చెల్లెలు రేణుకకు తన క్లాస్‌మేట్ అనుకుంటా. అందుకే అప్పుడప్పుడు రతన్ గురించి ప్రస్తావన వచ్చేది. రతన్ చూడటానికి అందంగా, హుందాగా ఉండేవాడు. తక్కువగా మాట్లాడేవాడు. తండ్రి మాట జవదాటడని చెప్పుకుంటూ ఉండేవాళ్లం. బహుశా అందుకే తనకు ఇష్టం లేకపోయినా అమెరికా నుంచి వచ్చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ తర్వాతి కాలంలో నేను హైదరాబాద్ వచ్చేసాను. మాకు కొంత మంది కామన్ ఫ్రెండ్స్ ఉన్నా- ఎక్కువ సార్లు కలవలేదు.

రతన్‌ను నేను మళ్లీ కలిసింది- ఫలక్ నామా ప్యాలెస్ ప్రారంభోత్సవంలో. టాటా గ్రూపునకు చెందిన తాజ్ హోటల్స్ ఈ ప్యాలెస్‌ను లీజ్‌కు తీసుకొని హోటల్‌గా పునరుద్ధరించారు. దీని ప్రారంభోత్సవానికి దేశంలోని అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. టాటా గ్రూపు ఛైర్మన్ హోదాలో రతన్ కూడా వచ్చారు. ఆ సమయంలో మళ్లీ తనను కలిసాను. కాలేజీలో ఉన్నప్పుడు ఎంత హుందాగా ఉన్నాడో.. అంతే హుందాగా ఉన్నాడు. ఆప్యాయంగా పలకరించాడు. ఆ తర్వాత మేమిద్దరం పెద్దగా కలసినది లేదు. కానీ తన వ్యక్తిత్వంతో ఒక చెరగని ముద్ర వేశాడు. నాకు తెలిసి- శత్రువులు లేని అతి కొద్ది మంది వ్యక్తుల్లో రతన్ కూడా ఒకరు. ఇక్కడ ఇంకో విషయం కూడా చెప్పాలి. 1962లో ఇండో-చైనా యుద్ధం జరుగుతున్న సమయంలో అనుకుంటా- రతన్ అమెరికాలో ఒక అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. కానీ రతన్ కొన్ని కారణాల వల్ల భారత్‌కు తిరిగి వచ్చేయాల్సి వచ్చింది. ఆ అమ్మాయి ఇండియాకు రాలేని పరిస్థితి. దాంతో ఆ పెళ్లి ఆగిపోయింది. ఆ సమయంలో ముంబాయి సోషల్ సర్కిల్స్‌లో అదొక పెద్ద వార్త. కారణం తెలియదు కానీ- ఆ తర్వాతి కాలంలో రతన్ ఎవరినీ పెళ్లి చేసుకోలేదు. ఒంటరిగానే మిగిలిపోయాడు. ఆ ఒంటరితనాన్ని కూడా హుందాగా గడిపాడు. తాను చిన్నప్పటి నుంచి నేర్చుకున్న విలువలను తుదిదాకా వీడని అతి కొద్ది మందిలో రతన్ ప్రథమ స్థానంలో ఉంటాడనటంలో ఎటువంటి సందేహం లేదు!

• రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్

భోజన విధి

భోజనకుతూహలం
ఆహారంతో ఆరోగ్యం

ఆయుర్వేద సంహితా గ్రంథాల యుగం తరువాత ఆహార ప్రాధాన్యతని వివరిస్తూ 15వ శతాబ్దిలో క్షేమశర్మ- "క్షేమకుతూహలం". 15వ శతాబ్దిలో పండిత రఘునాథ సూరి "భోజనకుతూహలం" గ్రంథాలను వెలువరించారు. క్షేమకుతూహలంలో లేని అనేక ఆహారవైద్య విషయాలు భోజనకుతూహలంలో ఉన్నాయి. 1678లో తంజావూరులో మరాఠా రాజ్యస్థాపన చేసిన ఏకోజీ (శివాజీ సవతి సోదరుడు) రాణి దీపాంబికల ప్రోత్సాహంతో రఘునాథ పండితుడు భోజన కుతూహలం రాశాడు. తంజావూరులోనే నివసించాడు. అక్కడి తెలుగు వారితో పరిచయం కారణంగా భోజన కుతూహలంలో తెలుగుదనం కనిపిస్తుంది. ఇది సంస్కృత రచనే అయినా మనకు దగ్గరగా ఉంటుంది. కుతూహలం అంటే ఉత్సాహం, కోరిక అనే కాదు, అద్భుతమైన, ఉన్నతమైన, గొప్పదైన, ప్రశంసనీయమైన అనే అర్థాలు కూడా ఉన్నాయి. భోజనం తయారీ, దాన్ని వడ్డించటం, తినటం లాంటి విషయాల్లోని శాస్త్రీయతను వివరించటమే ఈ భోజనకుతూహలం లక్ష్యం.

అన్నమే ప్రాణాన్నిస్తోంది. అన్నమే సమస్త జీవులకూ పోషణ నిస్తోంది. ఆయుష్షునిస్తోంది. ఈ సృష్టి మొత్తాన్ని సంరక్షిస్తోంది. అన్నం లేకపోతే జీవి లేదు, జీవం లేదు. ప్రాణదాత అయిన అన్నానికి దణ్ణాలు చెపుజి;కుంటూ రఘునాథ సూరి షుమారుగా 350 ఏళ్ల క్రితం రాసిన భోజన కుతూహలం గ్రంథం కుతూహలం కలిగించే అనేక ఆహార విషయాల సమాహారంగా సాగుతుంది. "ఇతి వ్యాసస్మరణాచ్ఛ భోజనద్రవ్యాణి తద్గుణాశ్చభిదీయతేఖ"- ఈ విధంగా వ్యాసభగవానుణ్ణి స్మరించుకుంటూ, భోజన ద్రవ్యాలు, వాటి గుణాలు చక్కగా వివరిస్తానని సంకల్పం చెప్పుకొని భోజనకుతూహలం గ్రంథాన్ని ప్రారంభిస్తాడు పండిత రఘునాథ సూరి.

"జీర్ణే హితం మితం చాద్యాత్ ఇత్యాయుర్వేదోపదేశాత్
భోక్తవ్యం సఘృతం సోష్ణం హితమ్ పథ్యం మితం తథాఖ!"

అనే శ్లోకంలో ఎలాంటి ఆహారాన్ని తినాలనే విషయాన్ని వర్ణిస్తాడు, దీనిలో కొన్ని ముఖ్యమైన అంశాలున్నాయి.

జీర్ణశక్తి ఆధారంగా..

సాధారణంగా తేలికగా జీర్ణమయ్యే పదార్థాలే తినాలి. మన జీర్ణశక్తి ఎంత సమర్థమైనదో దాన్ని బట్టి తీసుకోదగిన ఆహారాన్ని ఎంచుకోవాలి. పర్వతాలు ఫలహారం చేయగలంత జీర్ణశక్తి ఉన్నవారికి ఏది తిన్నా చెల్లిపోతుంది. కానీ కడుపులో జాఠరాగ్ని అరకొరగా ఉన్నప్పుడు ఏదో ఒక సమస్య బాధిస్తూనే ఉంటుంది సమస్తమైన అనారోగ్యాలకూ జీర్ణశక్తి వైఫల్యమే మొదటి కారణం. కాబట్టి ప్రయత్న పూర్వకంగా అగ్నిబలం కాపాడలంటుంది శాస్త్రం. జీర్ణే అంటే ఒకసారి తీసుకున్న ఆహారం పూర్తిగా అరిగాకే మరో ఆహారం తినాలని.

నాలుగు సూత్రాలు

"సఘృతం సోష్ణం హితమ్ పథ్యం" అంటూ ఆహారానికి సంబంధించి నాలుగు సూత్రాలను రఘునాథ పండితుడు వివరిస్తున్నాడు. అవి
1) కల్తీ లేని మంచి నెయ్యితో భోజనం
2) వేడిగా తాజాగా ఉన్న ఆహారం
3) సరిపడే పదార్థాలను తెలుసుకుని తినటం
4) మోతాదెరిగి మితంగా తినటం

హితవైన ఆహారం

తినబోయే ముందు ఆ పదార్థం మన శరీరానికి సరిపడుతుందో.. లేదో కూడా ఆలోచన చేయాలి. ఒకప్పటికన్నా ఎలర్జీ రోగుల సంఖ్య ఇప్పుడు ఎక్కువగా ఉంది. ఎలర్జీ తీవ్రతను తగ్గించాలంటే ఆచితూచి తినటం అవసరం.

మితాహారం: ఏ పదార్థాన్నయినా మితంగానే తినాలి. ఒకే పదార్థాన్ని అదేపనిగా తింటే వికటిస్తుంది. ఆహారం అనేది ఔషధం కాబట్టి మోతాదెరిగి తీసుకోవాలి.

ఆద్యం: ఆద్యం అంటే అన్ని పోషకాలూ కలిగి ఆరురుచులతో కూడిన రాజభోజనం అని!

ఆయుర్వేదం వివిధ ఆహార ద్రవ్యాలలోని పోషకాలను వాటికి గల రుచులను బట్టి నిర్ణయిస్తుంది. మనం తినే మొత్తం అన్నంలో తీపి, పులుపు, ఉప్పు, కారం, వగరు, చేదు ఈ ఆరు రుచులూ ఉండేలా చూసుకుంటే అది 'ఆద్యం'.



బిజినెస్

శ్రీకాకుళం ● శనివారం 12 అక్టోబరు 2024

ఆదాయ పన్ను వసూళ్లలో 18 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: ఆదాయ పన్ను (ఐటీ) నికర వసూళ్లు అక్టోబరు 10వ తేదీ నాటికి 18.3 శాతం పెరిగి రూ.11.25 లక్షల కోట్లకు చేరాయి. అందులో వ్యక్తిగత ఐటీ వసూళ్లు రూ.5.98 లక్షల కోట్లు కాగా కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.4.94 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇవికాకుండా సెక్యూరిటీ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) రూపంలో రూ.30,630 కోట్లు, ఇతర పన్నులు రూ.2150 కోట్లు ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన పన్ను వసూలు మొత్తం రూ.9.51 లక్షల కోట్లు. కాగా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అక్టోబరు 10వ తేదీ మధ్య కాలంలో పన్ను రిఫండ్స్ మొత్తం రూ.2.31 లక్షల కోట్లుంది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే ఇది 46 శాతం అధికం. స్థూల ప్రాతిపదికన ప్రత్యక్ష పన్ను వసూళ్లు 22.3 శాతం పెరిగి రూ.13.57 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇందులో వ్యక్తిగత ఐటీ వసూలు రూ.7.13 లక్షల కోట్లు కాగా కార్పొరేట్ పన్ను వసూలు రూ.6.11 లక్షల కోట్లుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల రూపంలో మొత్తం రూ.22.07 లక్షల కోట్లు వసూలు చేయాలన్నది ప్రభుత్వం బడ్జెట్లో నిర్దేశించిన లక్ష్యం.

తగ్గిన ఫారెక్స్ నిల్వలు

న్యూఢిల్లీ: విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు అక్టోబరు 4తో ముగిసిన వారంలో 370.9 కోట్ల డాలర్ల మేరకు తగ్గి 70,117.60 వద్ద స్థిరపడ్డాయని ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి. అంతకు ముందు వారంలో ఇవి చారిత్రక గరిష్ఠ స్థాయి 70,488.50 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. ఇదే వారంలో బంగారం నిల్వలు 4 కోట్ల డాలర్ల మేరకు దిగజారి 6,575.6 కోట్ల డాలర్ల వద్ద స్థిరపడ్డాయి.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	77,400 ▲	70,950 ▲	1,02,000 ▲
ముంబై	75,623 ▲	69,271 ▲	89,963 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

12వ తేదీ			
హైదరాబాద్	510	విజయవాడ	525
వరంగల్	512	గోదావరి	525
చిత్తూరు	538	విశాఖపట్నం	525
		డజను గుడ్లు రూ. 78	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	114	విజయవాడ	125
వరంగల్	114	గుంటూరు	125
కరీంనగర్	114	ఒంగోలు	125
మహబూబ్‌నగర్	114	చిత్తూరు	126
కర్నూలు	114	నెల్లూరు	126
విశాఖపట్నం	120	అనంతపురం	126
గోదావరి	125		

రతన్ టాటా వారసుడిగా నోయల్ టాటా



టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎంపిక

- వెంటనే అమల్లోకి వచ్చిన నియామకం
- రతన్ టాటా సవతి సోదరుడే నోయల్
- నలభై ఏళ్లకుపైగా టాటా గ్రూప్‌తో అనుబంధం

ముంబై: టాటా గ్రూప్‌లో వారసత్వ పగ్గాల బదిలీ ప్రశాంతంగా జరుగుతోంది. టాటా ట్రస్ట్స్ కొత్త చైర్మన్‌గా రతన్ టాటా సవతి సోదరుడు నోయల్ టాటా (67) నియమితులయ్యారు. ముంబైలో శుక్రవారం జరిగిన టాటా ట్రస్ట్స్ ట్రస్టీల సమావేశం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ట్రస్టులకు టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ ఈక్విటీలో 66 శాతం వాటా ఉంది. దాదాపు ఈ ట్రస్టులన్నిటిలో నోయల్ టాటా ఇప్పటికే ట్రస్టీగా ఉన్నారు. కొత్త చైర్మన్‌గా నోయల్ టాటా నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని టాటా ట్రస్ట్స్ ఒక ప్రకటనలో తెలిపింది. 'రతన్ టాటా, టాటా గ్రూప్ వ్యవస్థాపకుల వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ఎదురు చూస్తున్నా' అంటూ ఈ ప్రకటన వెలువడిన వెంటనే నోయల్ టాటా ట్వీట్ చేశారు.

2012లోనే తెరపైకి పేరు

ప్రచారానికి దూరంగా ఉండే నోయల్ టాటా పేరు నిజానికి 2012లోనే రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్ చైర్మన్‌గా తెరపైకి వచ్చింది. అయితే అప్పట్లో ఆయన తన బావమరిది సైరస్ మిస్త్రీకి ఈ పదవి కట్టబెట్టేందుకు వీలుగా ఆ పదవిపై పెద్దగా ఆసక్తి చూపలేదంటారు. ఇప్పుడు రతన్ టాటా, సైరస్ మిస్త్రీ ఇద్దరూ లేకపోవడంతో ఇక టాటా గ్రూప్ సారథ్యం స్వీకరించేందుకు నోయల్ టాటా కాదనలేదని సమాచారం.

టాటాల మనిషే

రతన్ టాటా సవతి సోదరుడైన నోయల్ టాటాకు.. టాటా గ్రూప్‌తో నలభై ఏళ్లకుపైగా అనుబంధం ఉంది. టాటా గ్రూప్ రిటైల్ కంపెనీ 'ట్రెంట్' బహుముఖ విస్తరణలో నోయల్ టాటాది కీలక పాత్ర. 1998లో ఒక స్టోర్‌తో ప్రారంభించి వివిధ ఫార్మాట్లలో ఆ సంస్థను 700కుపైగా స్టోర్లకు విస్తరించారు. వెస్ట్‌సైడ్, జుడియో, క్రోమాతో పాటు ఇటీవల టాటాల గూటికి చేరిన బిగ్ బాస్కెట్ వంటి కంపెనీలన్నీ ట్రెంట్ గొడుకు కిందే పనిచేస్తాయి. లిస్టెడ్ కంపెనీ అయిన ట్రెంట్ ప్రస్తుత మార్కెట్ క్యాప్ రూ.1.81 లక్షల కోట్ల వరకు ఉంది. ఇదిగాక టాటా గ్రూప్ కంపెనీలైన వోల్టాస్, టాటా ఇంటర్నేషనల్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ వంటి అనేక టాటా గ్రూప్ కంపెనీలకూ నోయల్ చైర్మన్‌గా ఉన్నారు. వీటికి తోడు టాటా స్టీల్, టైటాన్ కంపెనీలకు వైస్ చైర్మన్‌గానూ నోయల్ టాటా వ్యవహరిస్తున్నారు.

కుటుంబ నేపథ్యం

నావెల్ హెచ్ టాటా.. నోయల్ టాటా తండ్రి. తల్లి సిమోన్ హెచ్ టాటా స్విట్జర్లాండ్‌కు చెందిన వ్యాపారవేత్త. సిమోన్ హెచ్ టాటా కంటే ముందే నావెల్ హెచ్ టాటా రతన్ టాటా తల్లి సూనూ కమిశారియట్‌ను వివాహం చేసుకున్నారు. ఆ పెళ్లి ద్వారా నావెల్ హెచ్ టాటాకు రతన్, జిమ్మీ జన్మించారు. ఈ ముగ్గురు అన్నదమ్ముల్లో నోయల్ టాటా మాత్రమే వివాహితుడు. రతన్ టాటా, జిమ్మీ టాటా అవివాహితులు. నోయల్ టాటా భార్య ఆలూ మిస్త్రీ.. రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్ పగ్గాలు చేపట్టిన సైరస్ మిస్త్రీకి స్వయానా సోదరి. షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ అధినేత పల్లోంజీ మిస్త్రీ కుమార్తె.

షాపూర్జీ పల్లోంజీ కుటుంబానికి టాటా సన్స్‌లో 18.4 శాతం వాటా ఉన్న సంగతి తెలిసిందే. అంతేకాదు టాటా సన్స్‌లో షాపూర్జీ పల్లోంజీ కుటుంబం అతిపెద్ద ప్రైవేట్ వాటాదారుగా ఉంది. నోయల్ టాటా-ఆలూ మిస్త్రీ దంపతులకు లీ, మాయ అనే కుమార్తెలతో పాటు నెవిల్లే అనే ఒక కుమారుడు ఉన్నారు. ఇందులో లీ టాటా.. ప్రస్తుతం తాజ్ హోటల్స్‌ను నిర్వహించే ది ఇండియన్ హోటల్స్ వైస్ ప్రెసిడెంట్‌గా, మాయా టాటా క్యాపిటల్ కంపెనీలో ఉన్నత స్థానాల్లో పని చేస్తున్నారు. కుమారుడు నెవిల్లే కూడా ట్రెంట్, స్టార్ బజార్ సారథ్య బాధ్యతలు చూసుకుంటున్నారు.

పారిశ్రామికం నేలచూపు

న్యూఢిల్లీ: సుమారు రెండు సంవత్సరాల అనంతరం దేశంలో పారిశ్రామికోత్పత్తి ఆగస్టు నెలలో తొలిసారిగా ప్రతికూల వృద్ధిలో ప్రవేశించింది. మైనింగ్, విద్యుదుత్పత్తి రంగాల ఉత్పత్తి క్షీణత కారణంగా పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) గత ఏడాది ఆగస్టుతో పోల్చితే మైనస్ 0.1 శాతానికి దిగజారింది. జూలై నెల పారిశ్రామికోత్పత్తి వృద్ధి రేటును కూడా 4.8 శాతం నుంచి 4.7 శాతానికి కుదించారు. గత ఏడాది ఆగస్టులో ఐఐపీ వృద్ధి రేటు 10.9 శాతం ఉండగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-ఆగస్టు నెలల మధ్య కాలంలో ఐఐపీ వృద్ధి రేటు 4.2 శాతానికి పరిమితమైంది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 6.2 శాతంగా ఉంది. ఈ ఆగస్టులో మైనింగ్ రంగం మైనస్ 4.3 శాతం, తయారీ రంగం 0.1 శాతం, విద్యుత్ రంగం మైనస్ 3.7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2022 అక్టోబరులో నమోదైన 4.1 శాతం ప్రతికూల వృద్ధి తర్వాత ఐఐపీ నెగిటివ్ జోన్‌లోకి రావడం ఇదే ప్రథమం.

అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లో మార్కెట్

ముంబై: పారిశ్రామికోత్పత్తి గణాంకాలు వెలువడడానికి ముందు ఇన్వెస్టర్లలో నెలకొన్న అప్రమత్తత, అమ్మకాల ఒత్తిడి ప్రభావంతో శుక్రవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. కొద్ది రోజులుగా విదేశీ నిధులు తరలిపోతూ ఉండడం, రూపాయి బలహీనత, ప్రపంచ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇన్వెస్టర్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బ్యాంకింగ్, యుటిలిటీ, ఫైనాన్షియల్ విభాగాల షేర్లలో ఇన్వెస్టర్లు అమ్మకాలు సాగించారు. అయితే మెటల్ విభాగం షేర్లలో జోరుగా కొనుగోళ్లు సాగడంతో నష్టాలు కొంత మేరకు పరిమితం అయ్యాయి. మొత్తం మీద ఆటుపోట్లతో సాగిన పయనంలో సెన్సెక్స్ 230.05 పాయింట్ల నష్టంతో 81381.36 వద్ద ముగియగా నిఫ్టీ 34.20 పాయింట్ల నష్టంతో 24,964.25 వద్ద ముగిసింది. మార్కెట్‌ను ఉత్తేజపరిచే వార్తలేవీ లేకపోవడం వల్ల ట్రేడింగ్ పూర్తిగా సైడ్‌వేస్ ధోరణిలో సాగిందని విశ్లేషకులంటున్నారు.

ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్‌పై సెబీ దర్యాప్తు: ఎస్ఎంఈ విభాగంలోని ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్ షేర్ల లిస్టింగ్‌ను నిలిపివేయాలని బీఎస్ఈని సెబీ ఆదేశించింది. ఐపీఓకు అనుమతి కోరుతూ సమర్పించిన దరఖాస్తులో సంస్థ చేసినట్టు చెబుతున్న తప్పుడు ప్రకటనలపై సవివరమైన దర్యాప్తు చేపట్టాలని సెబీ నిర్ణయించింది. ఈ దర్యాప్తు 30 రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సెబీ గడువు పెట్టింది. ఆ సంస్థ ఐపీఓ ద్వారా సేకరించిన సొమ్మును వడ్డీ ఆర్జించే ఎస్క్రో ఖాతాలో భద్రపరచాలని బీఎస్ఈకి సూచించింది. ఎస్ఎంఈ వేదిక ద్వారా కంపెనీ షేర్ల లిస్టింగ్‌ను బీఎస్ఈ వాయిదా వేసిన 30 రోజుల అనంతరం సెబీ నుంచి ఈ ఆదేశాలు వెలువడ్డాయి. రూ.66-70 ధరల శ్రేణిలో జారీ అయిన ఈ ఐపీఓకి 345 రెట్లు అధిక సబ్‌స్క్రిప్షన్ లభించింది. రూ.45 కోట్లు వసూలు చేయాలన్నది లక్ష్యం కాగా రూ.10,000 కోట్లకు పైబడిన బిడ్లు దాఖలయ్యాయి.

- బర్నర్స్ తయారీ కంపెనీ మయూఖ్ డీల్ ట్రేడ్ లిమిటెడ్.. రైట్స్ ఇష్యూ ద్వారా రూ.49 కోట్లు సమీకరించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కంపెనీ బోర్డు ఆమోదం లభించిందని తెలిపింది. అలాగే రూ.5 ముఖ విలువతో కూడిన ప్రతి షేరును రూ.1 ముఖ విలువతో కూడిన ఐదు షేర్లుగా విభజించేందుకు కూడా బోర్డు ఆమోదం లభించిందని వెల్లడించింది.

ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి

ముంబై: ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం రేటు రోజురోజుకీ కుదేలవుతోంది. శుక్రవారం మరో 12 పైసలు నష్టపోయి రూ.84.10 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం రేటు ఇంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఇదే మొదటిసారి. శుక్రవారం ఉదయం గురువారంతో పోలిస్తే ఒక పైసా నష్టంతో రూ.83.97 వద్ద కొద్దిగా మెరుగ్గానే ప్రారంభమైనా ఇంట్రాడేలో రూ.83.96-84.10 మధ్య ట్రేడైంది. చివరికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.84.10 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న ఎఫ్‌పీఐల అమ్మకాలు, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో మండుతున్న చమురు ధర ఇందుకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

టయోటా కిర్లోస్కర్ కొత్త అర్బన్ క్రూయిజర్ హైరైడర్



బెంగళూరు: టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) మార్కెట్లోకి ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌ను విడుదల చేసింది. ప్రీమియం యాక్సెసరీస్ ప్యాకేజీ, స్మార్ట్‌నెస్, మరింత కంఫర్ట్‌తో దీన్ని తీసుకువచ్చింది. జీ, వీ వేరియంట్స్‌తో హైబ్రిడ్, నియో డ్రైవ్ పవర్‌ట్రెయిన్స్‌తో ఇది అందుబాటులో ఉండనుంది. దేశవ్యాప్తంగా ఉన్న టయోటా డీలర్‌షిప్ కేంద్రాల్లో సమగ్ర ప్యాకేజీతో ఈ అర్బన్ క్రూయిజర్ అందుబాటులో ఉంటుందని టీకేఎం వెల్లడించింది.

- జేఎం ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (జేఎంఎఫ్‌హెచ్‌ఎల్‌ఎల్).. ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. ఇందులో భాగంగా ఏలూరులో కంపెనీ కొత్త శాఖను ప్రారంభించింది. జేఎంఎఫ్‌హెచ్‌ఎల్‌ఎల్‌కు రాష్ట్రంలో ఇది 10వ శాఖ. ఈ కొత్త శాఖ ఏర్పాటుతో దేశవ్యాప్తంగా మొత్తం బ్రాంచీల సంఖ్య 126కి చేరింది.
- ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థ అల్ట్రావయోలెట్.. ఆంధ్రప్రదేశ్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో తొలి యూవీ స్పేస్ స్టేషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ సెంటర్‌లో 10.3 కిలోవాట్ ఎస్ఆర్‌బీ7 లిథియం అయాన్ బ్యాటరీతో కూడిన ఎఫ్77 మాక్ 2 ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ అందుబాటులో ఉంటాయి.
- ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ కంపెనీ వారివో మోటార్ ఇండియా.. బ్యాటరీ స్మార్ట్‌తో జట్టు కట్టింది. ఒప్పందంలో భాగంగా బీ2బీ ఎలక్ట్రిక్ మొబిలిటీ కోసం బ్యాటరీ స్వాపింగ్ టెక్నాలజీని బ్యాటరీ స్మార్ట్ అందించనుంది. వచ్చే ఏడాది చివరి నాటికి బీ2బీ విభాగంలో 20 వేల స్కూటర్లను విక్రయించాలని వారివో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వాహనాలకు అవసరమైన బ్యాటరీ స్వాపింగ్ సేవలను అందించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని వారివో భావిస్తోంది.



టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్ డీఎస్పీగా విధుల్లో చేరాడు. శుక్రవారం హైదరాబాద్‌లో డీజీపీ జితేందర్ రెడ్డిని ఆయన కార్యాలయంలోనే మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్టును అందించాడు. రాష్ట్ర కేబినెట్ తీర్మానం మేరకు నిబంధనలను సడలించి, ప్రత్యేక జీఓ విడుదల చేసి సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారు.



ఆస్ట్రేలియా హ్యాట్రిక్

9 వికెట్లతో పాకిస్థాన్‌పై గెలుపు

మహిళల టీ20 వరల్డ్ కప్

దుబాయ్: డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా టీ20 వరల్డ్ కప్‌లో వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ కొట్టింది. శుక్రవారం జరిగిన గ్రూప్ 'ఏ' మ్యాచ్‌లో తొమ్మిది వికెట్లతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. తద్వారా గ్రూప్ టాపర్ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోవడంతో సెమీఫైనల్ స్థానాన్ని దాదాపు ఖాయం చేసుకుంది. మొదట పాకిస్థాన్ 19.5 ఓవర్లలో 82 పరుగులకే కుప్పకూలింది. అలియా రియాజ్ (26), సిద్రా అమీన్ (12), ఇరామ్ జావెద్ (12) మోస్తరుగా ఆడారు. గార్డెనర్ నాలుగు, సదర్లాండ్, వేరామ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 11 ఓవర్లలో 83/1 స్కోరుతో ఛేదించింది. కెప్టెన్ హీలీ (37 రిటైర్డ్ హర్ట్), ఎలీస్ పెర్రీ (22 నాటౌట్) మెరిశారు. గార్డెనర్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఆదివారం జరిగే తదుపరి మ్యాచ్‌లో భారత్‌ను ఆస్ట్రేలియా ఢీకొననుంది.

సంక్షిప్తస్కోర్లు: పాకిస్థాన్: 19.5 ఓవర్లలో 82 ఆలౌట్ (అలియా రియాజ్ 26, సిద్రా అమిన్ 12, ఇరామ్ జావెద్ 12, గార్డెనర్ 4/21, సదర్లాండ్ 2/15, వేరామ్ 2/16); **ఆస్ట్రేలియా:** 11 ఓవర్లలో 83/1 (హీలీ 37 రిటైర్డ్ హర్ట్, ఎలీస్ పెర్రీ 22 నాటౌట్, గార్డెనర్ 7 నాటౌట్, సాదియా ఇక్బాల్ 1/17).

ఫైనల్లో అలాస్కన్‌తో త్రివేణి ఢీ

లండన్: గ్లోబల్ చెస్ లీగ్ ఫైనల్లో టేబుల్ టాపర్ పీబీజీ అలాస్కన్ నైట్స్‌తో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ అమీతుమీ తేల్చుకోనుంది. శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో త్రివేణి 9-7తో ఆల్పైన్ ఎస్‌జీ పైపర్స్‌పై గెలిచింది. ఇతర మ్యాచ్‌ల్లో అలాస్కన్ నైట్స్ 14-5తో అమెరికన్ గ్యాంబిట్స్‌పై, గ్యాంజీస్ గ్రాండ్‌మాస్టర్స్ 12-4తో అప్‌గ్రాడ్ ముంబా మాస్టర్స్‌పై నెగ్గాయి. లీగ్ దశ ముగిసేసరికి అలాస్కన్ 114 పాయింట్లతో టాప్‌లో నిలవగా, త్రివేణి 99 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. శనివారం ఫైనల్ జరగనుంది.

టార్గెట్.. క్లీన్‌స్వీప్

మ్యాచ్ రా. 7 గం.నుంచి స్పోర్ట్స్ 18లో...



ఉప్పల్ మైదానంలో పిచ్‌ని పరిశీలిస్తున్న కెప్టెన్ సూర్యకుమార్

టీమిండియాలో మార్పులు? బంగ్లాతో నేడు ఆఖరి టీ20

ఉప్పల్ వేదికగా పోరు

హైదరాబాద్: తొలి రెండు టీ20ల్లో ఏకపక్ష విజయాలు సాధించిన భారత్..బంగ్లాదేశ్‌తో ఆఖరి మ్యాచ్‌లోనూ ఆ జోరు కొనసాగించడం ద్వారా సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని భావిస్తోంది. రెండు జట్ల మధ్య మూడో, చివరి మ్యాచ్ శనివారం ఇక్కడ జరగనుంది. మరోవైపు ఈ మ్యాచ్‌లో గెలుపొంది వెటరన్ మహ్మదుల్లాకు విజయంతో వీడ్కోలునివ్వాలని బంగ్లాదేశ్ పట్టుదలగా ఉంది. సిరీస్‌ను టీమిండియా ఇప్పటికే సొంతం చేసుకున్న నేపథ్యంలో రిజర్వ్ ఆటగాళ్లను పరిశీలించే అవకాశముంది. దాంతో లెగ్‌స్పిన్నర్ రవి బిష్ణోయ్, హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మ, జితేశ్ శర్మ, హర్షిత్ రాణాల్లో ఒకరిద్దరికి స్థానం దక్కవచ్చు. రెండు మ్యాచ్‌ల్లోనూ ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ అంచనాలను అందుకోలేకపోయారు. మొదటి టీ20లో ఇద్దరూ తక్కువ స్కోర్లకే అవుట్‌కాగా..ఢిల్లీ మ్యాచ్‌లో చక్కటి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచలేకపోయారు. ఇక..తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్‌పై మరోసారి అందరి దృష్టి నిలిచింది. రెండో టీ20లో బంగ్లాదేశ్ బౌలర్లను ఎడాపెడా బాదేసిన నితీశ్..బౌలింగ్‌లోనూ రాణించి రెండు వికెట్లు పడగొట్టాడు. సుదీర్ఘకాలం తర్వాత జట్టులో చోటు దక్కించుకున్న మిస్టర్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి రెండు మ్యాచ్‌ల్లోనూ సత్తా చాటాడు. స్పీడ్‌స్టర్ మయాంక్ యాదవ్ 150 కి.మీ.లకుపైగా వేగంతో ఆకట్టుకున్నాడు. 38 ఏళ్ల బంగ్లా వెటరన్ ఆటగాడు మహ్మదుల్లా ఆఖరి టీ20 మ్యాచ్ ఆడబోతున్నాడు. ఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టాపార్డర్ బ్యాటర్లంతా విఫలమైన వేళ..మహ్మదుల్లా (41)నే చెప్పుకోతగ్గ స్కోరు చేయడం గమనార్హం. మరి..విజయంతో అతడికి వీడ్కోలు పలకాలంటే బంగ్లాదేశ్ బ్యాటర్లతోపాటు బౌలర్లు అద్భుతంగా రాణించక తప్పదు.



షంటో

జట్లు (అంచనా)

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్, రింకూ సింగ్, హార్దిక్, పరాగ్, సుందర్, వరుణ్/బిష్ణోయ్, అర్ష్‌దీప్, మయాంక్ యాదవ్/హర్షిత్.

బంగ్లాదేశ్: షంటో (కెప్టెన్), పర్వేజ్, లిటన్ (కీపర్), తౌహిద్, మహ్మదుల్లా, మెహ్దీహసన్, మెహ్దీహసన్ మిరాజ్, రిషద్, టస్కిన్, తన్జిమ్ సకీబ్, ముస్తాఫిజుర్

పిచ్: ఈ పిచ్‌పై 2024 ఐపీఎల్‌లో మూడు జట్లు తొలుత బ్యాటింగ్ చేసి 200లకుపైగా పరుగులు చేసి గెలుపొందాయి. అంటే..పరుగుల వరద ఖాయమన్నమాట.

వాతావరణం..

గత రెండు రోజులుగా హైదరాబాద్‌లో సాయంత్రం వేళ వర్షం కురుస్తోంది. శుక్రవారం కూడా భారీ వర్షం కురవడంతో మైదానాన్ని కవర్లతో కప్పాల్సి వచ్చింది. దాంతో బంగ్లాదేశ్ జట్టు ప్రాక్టీస్‌కు అంతరాయం కలిగింది. శనివారం ఉదయం వర్షం కురిసే అవకాశం 40 శాతం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే మ్యాచ్ సమయంలో వర్షానికి లేకపోయినా, ఆకాశం మేఘావృతమై ఉంటుందని సమాచారం.

స్పోర్ట్స్

మహిళల వరల్డ్‌కప్‌లో నేడు

న్యూజిలాండ్ X శ్రీలంక	మ. 3.30
బంగ్లాదేశ్ X దక్షిణాఫ్రికా	రా. 7.30

కివీస్‌తో టెస్టులకు రోహిత్ సేన ఇదే..

రిజర్వ్ ఆటగాడిగా నితీశ్



ముంబై: స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరగనున్న మూడు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలోని ఈ జట్టుకు బుమ్రాను వైస్‌కెప్టెన్‌గా నియమించారు. ఈనెల 16న బెంగళూరులో జరిగే తొలి టెస్టుతో ఈ సిరీస్ ఆరంభమవనుంది.

జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్),బుమ్రా (వైస్ కెప్టెన్)యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫ్‌రాజ్ ఖాన్, రిషభ్ పంత్ (వికెట్‌కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్‌కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్‌దీప్; **రిజర్వ్ ప్లేయర్లు:** నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ

సెమీస్‌లో రష్మిక

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఐటీఎఫ్ మహిళల వరల్డ్ టెన్నిస్ టూర్ మైసూర్ ఓపెన్‌లో హైదరాబాద్ అమ్మాయి శ్రీవల్లి రష్మిక సెమీఫైనల్లో ప్రవేశించింది. శుక్రవారం జరిగిన క్వార్టర్స్ పోరులో శ్రీవల్లి 6-2, 6-2తో భారత్‌కే చెందిన ఆకాంక్షపై నెగ్గి టైటిల్‌కు చేరువైంది. అంతకుముందు జరిగిన ప్రీక్వార్టర్స్‌లో రష్మిక 6-1, 6-3తో తనీషా కశ్యప్‌పై గెలుపొందింది.

చెలరేగిన ఆంధ్ర బౌలర్లు

విదర్భ 118 ఆలౌట్



శశికాంత్ (3/31)

నాగ్‌పూర్: ఆంధ్ర పేస్ బౌలర్లు చెలరేగడంతో రంజీ సీజన్ తొలి మ్యాచ్‌లో విదర్భ జట్టు కుప్పకూలింది. సొంతగడ్డపై శుక్రవారం మొదలైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన విదర్భ.. పిచ్‌ని సరిగా అంచనా వేయలేక తొలి ఇన్నింగ్స్‌లో 38.5 ఓవర్లలో కేవలం 118 పరుగులకే ఆలౌటైంది. అక్షయ్ వాడ్కర్ (46 నాటౌట్) మినహా అందరూ విఫలమయ్యారు. ఆంధ్ర పేసర్లు శశికాంత్ (3/31), స్టీఫెన్ (2/43), సత్యనారాయణ రాజు (2/26)తోపాటు స్పిన్నర్ లలిత్ మోహన్ (2/18) అదరగొట్టారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ చేపట్టిన ఆంధ్ర జట్టు 33 ఓవర్లలో వికెట్ నష్టానికి 114 పరుగులు చేసింది. అభిషేక్ రెడ్డి (62 నాటౌట్), షేక్ రషీద్ (49 నాటౌట్) క్రీజులో ఉన్నారు. హనుమ విహారి (1) విఫలమయ్యాడు.

పాక్‌కు ఘోర పరాభవం

ఇన్నింగ్స్ తేడాతో ఇంగ్లండ్ విజయం

ముల్తాన్: టెస్టు క్రికెట్ చరిత్రలోనే ఘోర పరాజయాన్ని పాకిస్థాన్ జట్టు మూటగట్టుకుంది. శుక్రవారం ముగిసిన తొలి టెస్టులో ఇంగ్లండ్ జట్టు ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 152/6తో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన పాకిస్థాన్ 220 పరుగులకు ఆలౌటైంది. 11వ నెంబర్ ఆటగాడు అబ్రార్ అహ్మద్ జ్వరం కారణంగా బ్యాటింగ్‌కు దిగలేదు. సల్మాన్ ఆగా (63), ఆమెర్ జమాల్ (55 నాటౌట్) రాణించారు. ఐదోరోజు పతనమైన మూడు వికెట్లనూ జాక్ లీచ్ సాధించాడు. మొత్తంగా లీచ్‌కు నాలుగు వికెట్లు దక్కాయి. కాగా 147 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో మొదటి ఇన్నింగ్స్‌లో 500కు పైగా పరుగులు సాధించి..ఇన్నింగ్స్ తేడాతో ఓటమిపాలైన తొలి జట్టుగా పాక్ అపఖ్యాతిని మూటగట్టుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో పాక్ 556, ఇంగ్లండ్ 7 వికెట్లకు 823 (డిక్లేర్డ్) పరుగులు చేశాయి.



జాక్ లీచ్ (4/30)

కాగా 2021 ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకూ పాకిస్థాన్ జట్టుకు సొంతగడ్డపై విజయం దక్కలేదు. అప్పటినుంచి 11 టెస్టులాడి ఏడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది.

దేవర 2లో రణ్‌బీర్, రణ్‌వీర్?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రం ఇటీవలే విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న 'దేవర 2' చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'దేవర' చిత్రంలో విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్, కథానాయికగా జాన్వీకపూర్ నటించారు. వీరితో పాటు రెండో భాగంలో మరికొందరు బాలీవుడ్ తారలు భాగమవనున్నారని ఆయన చెప్పారు. 'దేవర 2'లో కొన్ని అతిథి పాత్రలు ఉన్నాయి. అవి కథలో చాలా కీలకంగా ఉంటాయి. రణ్‌వీర్‌సింగ్, రణ్‌బీర్‌కపూర్ లాంటి బాలీవుడ్ స్టార్స్ ఆ పాత్రల్లో నటిస్తే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. జరుగుతుందో లేదో తెలియదు కాబట్టి ఇప్పుడే దీని గురించి నేను ఎక్కువ మాట్లాడకూడదు. కొంతమంది తెలుగు, తమిళ హీరోలు అయినా ఆ పాత్రలు పోషిస్తే బావుంటుంది. వారి పేర్లు చెబితే ఇప్పటి నుంచే ఊహాగానాలు మొదలవుతాయి కాబట్టి చెప్పడం లేదు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాం' అన్నారు.



వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లో సందడి నెలకొంది. శుక్రవారం వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి ఈ మూవీ సెట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో కలసి వెంకటేశ్, అనిల్ రావిపూడి, మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేశ్ దిగిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

రాజకీయాల్లోకి సాయాజీ షిండే



వెండితెరపై విలన్, కమెడియన్ పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠా నటుడు సాయాజీషిండే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఆయన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లో చేరారు. అజిత్‌పవార్ స్వయంగా కండువా కప్పి సాయాజీ షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. అజిత్‌పవార్ పనితీరు నచ్చి ఎన్సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు షిండే తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ తరపున ప్రచారం చేయడంతో పాటు సాయాజీ షిండే ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారని సమాచారం.

రేసర్‌గా నిఖిల్



సుధీర్ వర్మ దర్శకత్వంలో నిఖిల్ సిద్ధార్థ్, రుక్మిణీ వసంత్ జంటగా నటిస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తున్నారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో నిఖిల్ రిషి అనే పాత్రలో రేసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. హర్ష చెముడు, దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎడిటర్: నవీన్ నూలి, సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ప్రసాద్.

మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నా



బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్‌ను కథానాయిక రష్మిక మందన్న పొగడ్తలతో ముంచెత్తారు. శుక్రవారం అలియా నటించిన 'జిగ్రా' చిత్రం విడుదలైంది. ప్రత్యేక ప్రదర్శనకు రష్మిక హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అలియా కథల ఎంపిక అద్భుతంగా ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో రష్మిక మెచ్చుకున్నారు. 'అలియా నువ్వు మాకు దొరకడం ఓ వరం. నటిగా నీలోని ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇలానే మరెన్నో గొప్ప చిత్రాల్లో ప్రేక్షకులను అలరించాలి' అని ఆకాంక్షించారు.

గొప్ప చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుంది



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షీ చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 31 సినిమా విడుదలవుతోంది. శుక్రవారం ఈ చిత్ర దర్శకుడు, నిర్మాత మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "త్వరలోనే సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నాం. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఈ మధ్య కాలంలో తెరకెక్కిన గొప్ప చిత్రాలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. విజయంపై పూర్తి ధీమాతో ఉన్నాం" అని చెప్పారు. "ఇది 1980-90ల కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని రాసుకున్న కల్పిత కథ. ఇప్పటిదాకా నేను తీసిన సినిమాల్లో ఇది ప్రత్యేక చిత్రంగా నిలుస్తుంది. సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది" అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.

Printed and published by **Koganti Venkata Seshagiri Rao**, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and published at " Aamoda Press ", Etcherla Village, , Etcherla Mandal, Srikakulam Dist., A.P.,Pin 532410., Tel. No. 08942-281993, Tele./Fax : 08942-281996, Editor : K.Srinivas, RNI No. APTEL/2004/11741, **Managing Director : Vemuri Radha Krishna**, Founder: K.L.N.Prasad.